



'రాజముద్ర' తెలుగు దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించగలరు

సెల్ : 9182 474 575



www.rajamudranews.com

# అక్షర రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAAMUDHRA
RNI No: TELTEL/2024/86684



## విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575



| మేడ్చల్-మల్కాజ్‌గిరి | ఆదివారం | 20.07.2025 | సంపుటి : 2 | సంచిక :167 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | Sunday | 20.07.2025 | volume : 2 | Issue : 167 | Pages : 8 | Cost : 2/- |


### హైకోర్టు సీజేగా
## జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణ స్వీకారం

రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరుల హాజరు



తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు.

02



### కులగణన డేటా మాత్రమే కాదు..
## తెలంగాణ హెల్త్ చెకప్
సీఎం రేవంత్‌రెడ్డి

02



### 2026 నాటికి కాజీపేటలో
# రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

### 750 కోట్లతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్

- శరవేగంగా సాగుతున్న కోచ్ ఫ్యాక్టరీ పనులు
- వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారీ
- పనులను పరిశీలించిన అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి



కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు.అనంతరం అశ్వినీ వైష్ణవ్ మీడియాతో మాట్లాడారు. కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని.. పనులు వేగంగా సాగుతున్నాయని అన్నారు. 2026లో కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందన్నారు. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయన్నారు. భవిష్యత్తులో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.



06

### అహ్మదాబాద్ విమాన
## ప్రమాదంపై దుమారం

- పైలట్ ఆత్మహత్యే కారణమంటూ అమెరికన్ మీడియా కథనాలు
- మండిపడుతూ లీగల్ నోటీసులు పంపిన పైలట్ల సంఘాలు



04

### 2027 నాటికి మూడో అతి పెద్ద
## ఆర్థికశక్తిగా భారత్
కేంద్ర హోంమంత్రి అమిత్ షా



06

## ఏకపక్ష ఆంక్షలను ఎప్పటికీ పాటించబోం
ఈయూపై భారత్ ఆగ్రహం



03

### పదేళ్లు నేనే ముఖ్యమంత్రి
## అని ఎలా అంటారు

- ఇది కాంగ్రెస్ విధానాలకు పూర్తిగా వ్యతిరేకం
- రేవంత్ వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా రాజగోపాల్ అభ్యంతరం

### ఇక నుంచి స్ట్రేట్ ఫైట్..
## నో స్ట్రేట్ ఫైట్

- హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా
- బిఆర్ఎస్ నుంచి రావడానికి అనేక కారణాలు
- పదవుల కోసం ఏనాడూ పార్టీ మారలేదు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అనేకులు కుట్ర
- కొందరు కడుపులో కత్తులు పెట్టుకుని మాట్లాడుతారు
- హుజూరాబాద్ కార్యకర్తలతో ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు

03



హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా అని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు చేశామన్నారు. కొందరు సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో హుజూరాబాద్ భాజపా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.



03

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

- రోడ్లన్నీ జలమయంతో వాహనాదారుల ఇక్కట్లు
- నైరుతి ప్రభావంతో భారీ వర్షాలకు అవకాశం



03

### పవర్ లేకపోయేసరికి
## ఉండలేక పోతున్న కేటీఆర్

- కేటీఆర్‌ను సిరిసిల్లలో తరిమి కొట్టడం ఖాయం
- మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత మైనంపల్లి విమర్శలు


### నగరంలోని కాలుష్యకారక
## పరిశ్రల తరలింపు

- ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి

ఓఆర్ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే పక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో మంత్రులు, కమిటీ- సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు.



02



03

### టిటిడిలో అన్యమతస్థుల
## తొలగింపు
నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసిన టిటిడి

## ఫోన్ ట్యాపింగ్ కేసు
ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు

### సాగర్ క్రస్ట్ గేట్ల
## నుంచి నీరు లీక్

గతంలో మరమ్మతులు చేసినా కానరాని ఫలితం



02



### యాదగిరి గుట్టలో
## గరుడ టిక్కెట్

- టిక్కెట్ ధర ఐదు వేలుగా ప్రకటన
- ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్న ఇవో

02



# హైకోర్టు సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణ స్వీకారం

**రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరుల హాజరు**

**హైదరాబాద్, జూలై 19 :** తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ- ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

## జూబ్లీహిల్స్ గెలుపు మాదే : పిసిసి చీఫ్



**హైదరాబాద్, జూలై 19 :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థిని పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయిస్తుందని అన్నారు. ఎవరు పోటీలో ఉన్నా కాంగ్రెస్ విజయం లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు. బనకచర్ల విషయంలో హరీశ్‌రావు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షల మేరకే తెలంగాణలో పాలన జరుగుతోందని వివరించారు. నిత్యం విమర్శలే లక్ష్యంగా హరీష్ రావు ఎజెండాగా ఉందన్నారు. అంతకుముందు జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మురళీగౌడ్, సంజయ్‌గౌడ్ పార్టీలో చేరారు. వారికి మహేశ్‌కుమార్ గౌడ్ కండువా కప్పి ఆహ్వానించారు.

## ఉప్పల్‌లో క్రికెట్ అసోసియేషన్ మీటింగ్

**అంబుడ్స్‌మెన్‌గా సురేష్ కుమార్, ఎథిక్స్ ఆఫీసర్‌గా కేసీ భాను ఎన్నిక**

**హైదరాబాద్, జూలై 19 :** భారీ బందోబస్తు మధ్య ఉప్పల్ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేష్ జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. శనివారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో కొత్త అంబుడ్స్ మెన్ గా సురేష్ కుమార్, ఎథిక్స్ ఆఫీసర్ గా కేసీ భాను ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి 173 క్లబ్బుల కార్యదర్శులు మాత్రమే హాజరయ్యారు. ఈ సమావేశానికి గతంలో రద్దయిన 57 క్లబ్బుల కార్యదర్శులకు అనుమతి లేదని చెప్పడంతో ఆయా కార్యదర్శులను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. ఉప్పల్ స్టేడియం దగ్గర భారీ బందోబస్తు ఏర్పాటు- చేశారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆధ్వర్యంలో అనుమతి ఉన్న క్రికెట్ క్లబ్బుల కార్యదర్శులను మాత్రమే లోపలికి అనుమతిస్తున్నారు అయితే ఓవైపు మీటింగ్ జరుగుతుండగా అడ్డుకునేందుకు తెలంగాణ క్రికెట్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. గతంలో రద్దైన 57 క్లబ్ లను జగన్ అధ్యక్షుడు అయ్యాక తిరిగి ఎంట్రీ- ఇచ్చాయి. అయితే ఈ క్లబ్బులను ఈ 57 క్లబ్ లను యాక్టింగ్ ఐఈఆ ప్రెసిడెంట్ దల్జిత్ సస్పెండ్ చేశారు. దీంతో ఆఏఃలో పాల్గొనేందుకు వచ్చిన 57 క్లబ్ కార్యదర్శులను లోపలకి రానువకుండా గేట్ దగ్గరే సిబ్బంది అడ్డుకున్నారు. రద్దుచేసిన క్లబ్బుల కార్యదర్శులను అనుమతించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ క్రికెట్ జాయింట్ యాక్షన్ కమిటీ- సభ్యులు ధర్నాకు దిగారు. దీంతో ఉప్పల్ స్టేడియం దగ్గర ఉద్రికత్త నెలకొంది. మాజీ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో అక్రమాలు జరిగాయని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన సీఐడీ హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావుతోపాటు- -టె-జరర్ శ్రీనివాస్ రావు, సీఈఓ సునీల్ కంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు కవితలను సీఐడీ అరెస్టు చేసింది. ఈ క్రమంలో జగన్మోహన్ రావుతోపాటు- నిందితులకు మల్కాజిగిరీ కోర్టు పన్నెండు రోజుల రిమాండ్ విధించింది. ఇక ఈ అక్రమాల కేసులో రాజకీయ నాయకుల ప్రమేయంపై కూడా విచారణ జరపాలని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఇటీ-వల మరోసారి సీఐడీకి ఫిర్యాదు చేసింది.

## ఉరేసుకుని స్కూల్ టీచర్ ఆత్మహత్య

**స్నేహితుల వేధింపులే కారణమంటూ సెల్ఫీ**

**మెదక్, జూలై 19 :** మేడ్చల్‌లోని లాడ్జిలో మెదక్ జిల్లాకు చెందిన గవర్నమెంట్ స్కూల్ టీచర్ ఉరేసుకుని చనిపోయన ఘటన కలకలం రేపింది. మెదక్ పట్టణానికి చెందిన గవర్నమెంట్ టీచర్ కాముని రమేష్ శనివారం మేడ్చల్ లోని ఓ లాడ్జిలో ఉరేసుకుని ప్రాణం తీసుకున్నాడు. చనిపోయే ముందు తీసుకున్న సెల్ఫీ వీడియోలో తన చావుకు ఫ్రెండ్స్ వేధింపులు కారణమని రమేష్ చెప్పాడు. ప్రస్తుతం హవేలీ ఘనపూర్ మండలం సర్దన జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రమేష్ గతంలో తెలిసిన వారి దగ్గర పెద్ద మొత్తంలో అప్పులు చేశాడు. అప్పులు, వడ్డీలు భారమై చెల్లించలేక రమేష్ ఏడాది కిందట చేతులెత్తేశాడు. అప్పులిచ్చిన వారి ఒత్తిడితో మెదక్‌లో ఉన్న సొంత బిల్డింగ్, ప్లాట్లు- అమ్మి అప్పులు చెల్లించాడు. తీసుకున్న అప్పులు చెల్లించినప్పటికీ కొందరు ఇంకా డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్నారని, కోర్టులో చెక్ బౌన్స్ కేసులు వేసి ఇబ్బంది పెడుతున్నారని, భార్య, పిల్లలను రోడ్డుకు ఈడ్చారని రమేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. తన మరణానికి కారణం అయిన వారిని కఠినంగా శిక్షించాలని సెల్ఫీ వీడియోలో ముఖ్యమంత్రి, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్‌కు రమేష్ విజ్ఞప్తి చేశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టమ్‌కు పంపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

(మొదటిపేజీ తరువాయి)

అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ..కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని..పనులు వేగంగా సాగుతున్నా యని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. భవిష్యత్తులో కాజీపేట ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వరంగల్ ప్రజల కోరికను ప్రధాని నరేంద్ర మోడీ నెరవేర్చారని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాజీపేట రైల్వేకోచ్ పరిశ్రమ అనేది వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ అనేది 40 ఏళ్ల పోరాటమని, పివి నరసింహారావు కూడా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నించారని కిషన్ రెడ్డి అన్నారు. రైల్వే వ్యాగన్లు, కోచ్ లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను కాజీపేటకు ప్రధాని మంజూరు చేశారని, మోడీ ఏదైనా మాట ఇస్తే.. తప్పకుండా నెరవేరుస్తారని పేర్కొన్నారు.మోడీ గ్యారెంటీకి ప్రతిరూపమే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అని కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని స్వయంగా భూమిపూజ



చేశారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీతో 3 వేల మందికి నేరుగా ఉపాధి కల్పిస్తామని, తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం అని తెలియజేశారు. వరంగల్ కు ఎయిర్ పోర్టు కూడా ఇప్పటికే రావాల్సి ఉందని, ఎయిర్ పోర్టుకు భూములివ్వాలని గతంలో మాజీ సిఎం కెసిఆర్ ను కోరామని చెప్పారు. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని, ఎంత త్వరగా భూములిస్తే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు పూర్తవుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాజీపేట మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తెలంగాణ ప్రజల చాలా ఏళ్ల కల అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.



**కాచిగూడ- జోధ్‌పూర్ నూతన ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం**

హైదరాబాద్‌లోని కాచిగూడ నుంచి జోధ్‌పూర్‌కు నూతన ఎక్స్‌ప్రెస్‌ను రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రారంభించారు. కేంద్ర కిషన్‌రెడ్డి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుతో కలిసి లాంఛనంగా జెండా ఊపి రైలును ప్రారంభించారు. రైళ్ల సంఖ్యతో పాటు స్టేషన్ల విస్తరణ కూడా శరవేగంగా జరుగుతోందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాచిగూడ, సికింద్రాబాద్ సహా పలు రైల్వేస్టేషన్ల పునరుద్ధరణ జరగడం శుభపరిణామమన్నారు.



# సాగర్ క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీక్

**గతంలో మరమ్మతులు చేసినా కానరాని ఫలితం**

**నాగార్జునసాగర్, జూలై 19 :** తాజాగా ప్రాజెక్టులోని నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీకవుతోంది. దీంతో ఆందోళన నెలకొంది. బహుళార్థసాధక ప్రాజెక్టు నాగార్జునసాగర్‌కు ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి వస్తున్న భారీ వరదతో సాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. అయితే, సాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా నీరు లీకేజీ కావడంతో ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. జలశయానికి భారీగా వరద నీరు వచ్చినప్పుడల్లా స్పిల్‌వే దెబ్బతింటూనే ఉంది. వాస్తవానికి సాగర్ గేట్ల సామర్థం 20 లక్షల క్యూసెక్కులు కాగా, భారీ వరదలతో దెబ్బతిన్నచోట్ల మొదట్లో చిన్న చిన్న మరమ్మతులు చేశారు. 2009లో భారీగా వరద పోటెత్తినప్పుడు స్పిల్‌వే దెబ్బతింది. దీంతో 2010-12 లో రూ.40 కోట్లతో మరమ్మతులు చేపట్టారు. అప్పుడు జాతీయ నిర్మాణ సంస్థ (ఎన్ఏసి) సూచించిన మేరకు కాంక్రీట్ మిక్స్‌డ్ డిజైన్ ప్రకారం సిలికా ఫ్యూమ్, స్టీల్‌వైర్ ఫైబర్‌తో గుంతలను పూడ్చారు. ఆ ప్రాంతాల్లో ఎక్కడో ఒకచోట మినహాయిస్తే స్పిల్‌వే ఇంతవరకూ దెబ్బతినలేదు. మళ్లీ కొత్త ప్రాంతాల్లో గుంతలు పడినచోట అదే పద్ధతిలో మరమ్మతులు చేస్తే డ్యామ్‌కు భద్రత చేకూరుతుంది. 2012 లో స్పిల్‌వే భారీగా దెబ్బతింది. డ్యాం స్పిల్‌వేకు ఎం 60 కాంక్రీట్ వాడినప్పటికీ ఫలితం లేకపోయింది. ఏటా మరమ్మతులు చేస్తున్న పరిస్థితులు మెరుగుపడటం లేదు. ఆ తర్వాత 2013, 2020, 2021 సంవత్సరాల్లో వచ్చిన వరదలకు స్పిల్‌వేపై సుమారు 30 మీటర్ల లోపు భారీగుంతలు ఏర్పడ్డాయి. స్పిల్ వే మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని ఇంజనీర్లు పలుమార్లు అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు పంపించారు.గుంతల పరిమాణం పెరగడంతో రాష్ట్ర ప్రభుత్వం 2022లో రూ.20 కోట్లు- మంజూరు చేసింది. నాగార్జునసాగర్ జలాశయానికి రోజుకు 5 నుంచి 7 లక్షల క్యూసెక్కుల మేర నీరు రావడంతో అధికారులు అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేశారు. కోట్లాది రూపాయలు వెచ్చించి సాగర్‌కు ఏటా మరమ్మతులు చేస్తున్నా పరిస్థితులు మెరుగుపడటం లేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్పిల్ వే మరమ్మతు పనులకు సంబంధించి రూపకల్పనలో భాగంగా రూ.20 కోట్ల వ్యయంతో 2023 మార్చిలో మొదటి దశ పనులు ప్రారంభించి చివరి దశ పనులు 2023 అక్టోబర్‌లో పూర్తి చేశారు. అయితే ఈ పనులను చేపట్టిన స్వప్న కంస్ట్రక్షన్ గ్రూప్ కంపెనీ గతంలో ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల నుంచి నీటి విడుదల ద్వారా వరద ఉధృతికి ఏర్పడిన సుమారు 10 అడుగుల లోతు గుంతలను ఆధునిక పద్ధతుల ద్వారా పూడ్చామని, రాబోయే వరద ఉధృతికి ఈ భారీ గుంతలకు వేసిన కాంక్రీట్ చెదిరిపోకుండా ఉండడానికి విదేశాల నుంచి ప్రత్యేకంగా తెప్పించిన 'ఎం 60 గ్రేడ్ సిలికాన్ ఫైబర్ రీ ఇన్ఫోర్స్ డ్ కాంక్రీట్‌'ను ఉపయోగించామని తెలిపారు. గుత్తేదార్లు చేపట్టిన మరమ్మతుల్లో నాణ్యత లేకపోవడంతో వరదల్లో మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గుత్తేదార్లు నిర్మాణంలో నాణ్యత లోపాలు సాగునీటి ప్రాజెక్టుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రతి ఏటా ప్రవాహ ఉధృతికి అవి పెద్దవై పోతున్నాయి. వీటిని ఉపేక్షిస్తే సాగర్ భద్రతకు ముప్పు అని ఇంజినీర్లు చెబుతున్నారు. తాజాగా ప్రాజెక్టులోని నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీకవుతోంది. సాగర్ ప్రాజెక్టుకు మొత్తం 26 క్రస్ట్ గేట్లు- ఉన్నాయి. వాటిలో 8, 23, 24, 25వ నంబర్ క్రస్ట్ గేట్ల నుంచి వరద బయటకు వస్తోంది. నాలుగు గేట్లకు రబ్బర్ సీల్ నీరు కిందికి వెళ్తోంది. ఇలా ప్రతిరోజూ 70 క్యూసెక్కుల నీరు లీకవుతున్నట్లు- తెలుస్తోంది. అయితే మేలోనే ఆ గేట్లకు అధికారులు మరమ్మతులు చేశారు. అయినప్పటికీ నీరు లీకవుతుండటం పట్ల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## స్కూల్ బిల్డింగ్ పైనుంచి పడి టెన్త్ విద్యార్థి మృతి

**హైదరాబాద్, జూలై 19 :** 10వ తరగతి విద్యార్థి స్కూల్ బిల్డింగ్ పై నుంచి కిందపడి మృతి చెందాడు. ఈ విషాధ ఘటన మియాపూర్‌లోని మధుర నగర్‌లో జరిగింది. రిజ్వాన్ (15) అనే బాలుడు మధుర నగర్‌లోని సెయింట్ మార్టిన్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. రోజుమాదిరిగానే శనివారం పాఠశాలకు వెళ్లిన రిజ్వాన్.. ప్రమాదవశాత్తూ స్కూల్ బిల్డింగ్ నాలుగో అంతస్తు నుంచి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన రిజ్వాన్‌ను పాఠశాల సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించింది. గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆసుపత్రిలో చికిత్స పొందూతూ రిజ్వాన్ మరణించాడు. కుమారుడి మృతితో రిజ్వాన్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. రిజ్వాన్ ప్రమాదవశాత్తూ కిందపడ్డడా.. లేక మరేదైనా కారణం ఉందా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

### ఉరేసుకుని గురుకుల విద్యార్థి ఆత్మహత్య

**నిజామాబాద్, జూలై 19 :** ఆర్మూర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం (బైపిసి) చదువుతున్న విద్యార్థి గడ్డం సంతోష్ శనివారం చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా, నిజాంసాగర్ మండలం, ఆరేపల్లి గ్రామానికి చెందిన సంతోష్ ఉదయం కళాశాల ఆవరణలో నిర్వహించిన వ్యాయామంలో పాల్గొన్నాడు. కళాశాలకు వెళ్లడానికి స్నానం చేసి వస్తానని స్నేహితులతో చెప్పి టవల్ తీసుకుని కళాశాల గోడ దూకి కళాశాల గ్రౌండ్ వెనుక గల చెట్టు-కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని సహచర విద్యార్థులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. విద్యార్థుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్‌హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. విద్యార్థి మృతికి కారణాలు తెలియరాలేదని అన్నారు.

## యాదగిరి గుట్టలో గరుడ టిక్కెట్

- టిక్కెట్ ధర ఐదు వేలుగా ప్రకటన
- ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్న ఇవో

**యాదగిరిగుట్ట, జూలై 19 :** తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట వెళ్లే భక్తులకు అధికారులు గుడ్ న్యూస్ చెప్పారు. భక్తులు త్వరగా స్వామివారిని దర్శనం చేసుకోవడానికి తిరుమలలో శ్రీవాణి ట్రస్ట్ మాదిరిగా యాదగిరి గుట్టలో గరుడ టికెట్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని యాదగిరి గుట్ట ఆలయ ఈవో వెంకట్రావు వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లక్ష్మీ నరసింహా స్వామి భక్తులు త్వరగా స్వామి వారిని దర్శనం చేసుకోవడం కోసం గరుడ టికెట్ ను తీసుకొస్తామని.. ఈ టికెట్ ధర రూ.5 వేలు ఉంటుందని తెలిపారు. గరుడ టికెట్‌పై ఒక భక్తుడికి ఉదయం సుప్రభాతం నుంచి రాత్రి స్వామి వారి పవళింపు సేవ వరకు ఏ సమయంలోనైనా సాధారణ భక్తులకు అంతరాయం కలగకుండా దర్శనం కల్పిస్తామని చెప్పారు. అలాగే ఐదు లడ్డులు, కిలో పులిహోర అందించి అర్చకులతో ఆశీర్వచనం ఇప్పిస్తామన్నారు. అలాగే, యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ భక్తుల్లో ఆధ్యాత్మికత పెంపొందించడానికి హిందు ధర్మ వ్యాప్తి కోసం త్వరలోనే వైటీడీ పబ్లికేషన్స్ ద్వారా యాదగిరి ఆధ్యాత్మిక మాసపత్రికను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. మాసపత్రిక మొదటగా తెలుగులో తీసుకువస్తామని, రానున్న రోజుల్లో మిగితా భాషలకు విస్తరిస్తామని చెప్పారు. యాదగిరిగుట్టలో ప్రతి సంవత్సరం రూ.3 నుంచి 4 కోట్లు విద్యుత్ చార్జీ అవుతున్న నేపథ్యంలో ఆలయంలో గ్రీన్ ఎనర్జీ కాన్సెప్ట్‌ని డెవలప్ చేస్తున్నామని తెలిపారు. ఇందుకు నాలుగు మెగా వాట్ల బ్యాటరీ ఎనర్జీ, సోలార్ సిస్టమ్‌ను తీసుకువస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో యాదగిరి టీవీ ఛానల్ పెట్టాలనే ఆలోచలో ఉన్నామని తెలిపారు.

# కులగణన డేటా మాత్రమే కాదు.. తెలంగాణ హెల్త్ చెకప్

**సీఎం రేవంత్‌రెడ్డి**




**హైదరాబాద్:** రాష్ట్రంలో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగపడుతుందన్నారు. కులగణనపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ ఎంసీహెచ్‌ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కులాల వారీగా వెనుకబాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ.. కొత్త పాలసీలతో పాటు ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందుపర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది. వెనుకబాటుతనంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలు, వాటికి కారణాలను కూడా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమైందని.. దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, అధికారులు పాల్గొన్నారు.

## నగరంలోని కాలుష్యకారక పరిశ్రల తరలింపు

- ఓఆర్‌ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి



**హైదరాబాద్, జూలై 19 :** ఓఆర్‌ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే పక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో మంత్రులు, కమిటీ- సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధి విధానాలు, తరలింపు కేలండర్ ను రూపొందించాలని, తరలింపు పక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ- సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రాజీవ్ స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉన్న ఇల్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం పక్రియ పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సబ్ కమిటీ సభ్యులు సూచించారు. సామాన్యులు, మధ్య తరగతి వర్గాలకు ఇల్లు అందుబా టులో ఉండేలా హౌసింగ్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నెల రోజుల వ్యవధిలో వివిధ శాఖల ఆదాయాల పెరుగుదలపై ఆయా శాఖలో ఉన్న అధికారులు సమావేశంలో నివేదిక సమర్పించారు. కమర్షియల్ టాక్స్ శాఖలో 1.8 శాతం, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో 3.6 శాతం, గనుల శాఖలో 7శాతం ఆదాయం పెరుగుదల ఉన్నట్టు- అధికారులు మంత్రులకు నివేదించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మెట్రోపాలిటన్ ఏరియా నగర అభివృద్ధి శాఖ సెక్రటరీ,ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, గనుల శాఖ కమిషనర్ శశాంక, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, టిజిటిడిసి మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, డిప్యూటీ- సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈగలపెట్ట, దోమలపెంట పేర్లు మార్పు

**కృష్ణగిరి, బ్రహ్మగిరిగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**

**హైదరాబాద్, జూలై 19 :** శ్రీశైలం సమీపంలోని ఈగల పెంట, దోమల పెంట పేర్లు మారాయి. ఈగల పెంట, దోమల పెంట గ్రామాల పేర్లు మార్చుతూ ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈగల పెంటను కృష్ణ గిరి, దోమల పెంటను బ్రహ్మగిరిగా మార్చింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాల బోర్డులు కొత్త పేర్లతో మార్చాలని అధికారులు ఆదేశించారు. శ్రీశైలం వెళ్లే మార్గంలో కనిపంచే ఈ గ్రామాలు అక్కడి టూరిస్టులను ఆకర్షిస్తాయి. ఈ పేర్లేరటి వింతగా ఉన్నాయనుకుంటారు అందరూ. నాగర్ కర్నూలు జిల్లాలోని పరిసర ప్రాంతాల్లో ఉన్న ఈ గ్రామాలను తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 చట్టం ప్రకారం దోమలపెంటను బ్రహ్మగిరిగా, ఈగలపెంటను కృష్ణగిరిగా అధికారికంగా ప్రకటించిందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పేర్లు మార్చాలని తాను కూడా అన్ని శాఖల అధికారులను ఆదేశించానని చెప్పారు.

# ఇక నుంచి స్ట్రేట్ ఫైట్.. నో స్ట్రీట్ ఫైట్

- హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా
- బిఆర్ఎస్ నుంచి రావడానికి అనేక కారణాలు
- పదవుల కోసం ఏనాడూ పార్టీ మారలేదు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అనేకులు కుట్ర
- కొందరు కడుపులో కత్తులు పెట్టుకుని మాట్లాడుతారు
- హుజూరాబాద్ కార్యకర్తలతో ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు



**హైదరాబాద్, జూలై 19 :** హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా అని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు చేశామన్నారు. కొందరు సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని శామిర్‌పేటలో హుజూరాబాద్ భాజపా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌కు నా నిర్ణయాలు మొహమాటం లేకుండా చెప్పాను. గతంలో హుజూరాబాద్ ఉపఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవం గెలిచింది. నేను అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. గతంలో హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో నా ఓటమికి చాలా మంది కుట్రలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని గ్రామాలు లేవు. నేను పోరాటాలు చేస్తే కరీంనగర్ ప్రజలు అండగా ఉండేవారు. హుజూరాబాద్ గడ్డలో ప్రతి గ్రామంలోని వార్డు సభ్యుడిని గెలిపిస్తామని ఈటల తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటానని, వారిని కడుపులో పెట్టుకుని కాపాడు కుంటానని అన్నారు. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. హుజురాబాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామిర్‌పేట్‌లోని ఈటెల రాజేందర్ ఇంటికి శనివారం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి రాజేందర్ మాట్లాడారు. హుజురాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని ఉద్ఘాటించారు. ఇక నుంచి అక్కడ స్ట్రేట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజురాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారని ఉద్ఘాటించారు. తాను అలాగే వారిని కాపాడుకుంటానని మాటిచ్చారు. దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారని ఎంపీ ఈటెల రాజేందర్ గుర్తుచేశారు. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని.. తనకు తెలియని వారు లేరని... బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు. వీరుడు ఎక్కడ భయపడడు. హుజురాబాద్ గడ్డ మీద తన ప్రతి అనుచరుడు ఉంటారని వెల్లడించారు. తన సర్పంచులు, ఎంపీటీసీలు, తన వార్డ్ మెంబర్లు కూడా ఉంటారని తెలిపారు. దేశ ప్రధాని వ్యక్తుల కోసం కాకుండా వ్యవస్థ నిర్మాణం కోసం పని చేస్తున్నారని చెప్పారు. మనమంతా దేశ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని విమర్శించారు. కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారుని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యాలయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుఫాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటదని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళ్లు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఈటెల స్పష్టం చేశారు.



## అపోలోలో హైకోర్టు న్యాయమూర్తికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శ

**హైదరాబాద్, జూలై 19 :** జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హైకోర్టు న్యాయమూర్తి సీవీ భాస్కర్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.

## పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు

- ఇది కాంగ్రెస్ విధానాలకు పూర్తిగా వ్యతిరేకం
- రేవంత్ వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా రాజగోపాల్ అభ్యంతరం



**హైదరాబాద్, జూలై 19 :** పదేళ్లూ నేనే సిఎం అని రేవంత్ రెడ్డి అనడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇలా అనడం కాంగ్రెస్‌లో లేదని ఆయన శనివారం ట్వీట్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటె-డ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... 2034 వరకు ఈ పాలమూరు బిడ్డ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటాడని, పాలమూరు గడ్డ నుంచి ప్రభుత్వాన్ని నడిపిస్తాడని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ రేవంత్ వ్యాఖ్యలను తప్పు పట్టారు. రాబోయే పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి ప్రకటించు కోవడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్‌ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరుని అంటూ కామెంట్ రాశారు.

## పవర్ లేకపోయేసరికి ఉండలేక పోతున్న కేటీఆర్

- కేటీఆర్‌ను సిరిసిల్లలో తరిమి కొట్టడం ఖాయం
- మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత మైనంపల్లి విమర్శలు



**హైదరాబాద్, జూలై 19 :** పవర్ లేకపోతే కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు బతకలేక పోతున్నారని కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు దెప్పిపొడిచారు. కేటీఆర్ తన కంటే జూనియర్, బచ్చాగాడని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను సిరిసిల్లాలో చెప్పుతో కొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. కేటీఆర్ తన జీవితంలో ఏనాడూ ముఖ్యమంత్రి కాలేరని విమర్శించారు. శనివారం గాంధీభవన్‌లో మైనంపల్లి హన్మంత రావు మీడియాతో మాట్లాడుతూ కెటిఆర్ తీరుపై మండిపడ్డారు. కేటీఆర్ బాసన్లు తోముకోవాల్సిందేనని ఎద్దేవా చేశారు. మా జోలికి వస్తే మీ బావపై ఎటాక్ చేస్తామని హెచ్చరించారు.ఏం చేయడానికి భారత రాష్ట్ర సమితి పెట్టారని నిలదీశారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కేటీఆర్ మైండ్ పనిచేయడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే కేటీఆర్, హరీష్‌రావు ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. బావ, బామ్మర్థుల బట్టలు విప్పుతానని మైనంపల్లి హన్మంతరావు వార్నింగ్ ఇచ్చారు. కేటీఆర్ రెడ్‌బుక్ పెట్టుకొని ఏం చేస్తారని ప్రశ్నించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేటీఆర్ బద్నాం చేశారని విమర్శించారు. సెటిలర్స్‌ను కాపుడుకుంటానని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కి 24 సీట్లు ఇచ్చిన సెటిలర్స్‌పై కేటీఆర్‌కి అంత కోపం ఎందుకని నిలదీశారు. లోకల్, నాన్ లోకల్ అనే ఫీలింగ్ ఎందుకు తెస్తున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో కేటీ-ఆర్ షాడో ముఖ్యమంత్రిగా పనిచేశారని ఆరోపించారు. కేటీ-ఆర్ ది నరం లేని నాలుక అని ఆక్షేపించారు. జర్నలిస్ట్ స్వేచ్ఛ చనిపోవడానికి కారణం కేటీఆర్. ఆయన ప్రవర్తనలో మార్పు లేదు.. ఇప్పటికీ అలాగే మాట్లాడుతున్నాడు. కేటీఆర్ అరాచకాలపై పుస్తకం రాస్తాను. గడపగడపకి నేను రాసే పుస్తకాన్ని ఇచ్చే బాధ్యత నాదే. భార్య, భర్తలను కేటీఆర్ విడదీశాడని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కి లేదు. ఏపీలో వైసీపీ నేతలు భయపడి విదేశాలకు, వేరే రాష్ట్రాలకు పారిపోయారు. మూసీ చుట్టూ ఉన్న అక్రమ ఇళ్లు కూలగొడుతాం.. అడ్డు రావద్దని కేటీ-ఆర్ చెప్పాడు. పైసలు తీసుకొని పదవులు ఇస్తామని బీఆర్ఎస్ నాయకులు మోసం చేశారు. కేటీ-ఆర్ జైలు ఊచలు లెక్కపెట్టే రోజులు వస్తాయి. హరీష్‌రావు, కేటీఆర్‌లను అరెస్ట్ చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావట్లేదు. కేటీఆర్‌కి ఆయన భాషలో చెబితేనే అర్థం అవుతుంది. కాంగ్రెస్ హై కమాండ్ పిలుపునిస్తే లక్షలాది మంది శ్రేణులు రోడ్లపైకి వస్తారని మైనంపల్లి హన్మంతరావు హెచ్చరించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు

**హైదరాబాద్, జూలై 19 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో విచారణలో భాగంగా మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు అందించారు. నోటీసు అందుకున్న రెండు రోజుల్లో ఉదయం 11 నుండి సాయంత్రం 6 గంటల్లోపు వాగ్మూలం ఇచ్చేందుకు తమ కార్యాలయానికి రావాలని పేర్కొన్నారు. కాగా సిట్ నోటీసులపై ప్రవీణ్ కుమార్ స్పందించలేదు. వాగ్మూలం ఇచ్చేందుకు ఆయన నిరాకరించినట్లు- తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాల్సి వస్తుందనే నిరాకరిస్తున్నట్లు- సమాచారం. అయితే ఈనెల 14 న ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు ఇవ్వగా ఆయన ఇంకా స్పందించలేదు. గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో.. బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఫోన్‌ను హ్యాక్ చేస్తుందని, ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడుతుందని కేంద్ర ఎన్నికల సంఘంతో డీజీపీకి ఆయన ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. వాటి ఆధారంగానే ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు ఇచ్చారు.



## టిటిడిలో అన్యమతస్థుల తొలగింపు

### నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసిన టిటిడి

**తిరుపతి, జూలై 19 :** నలుగురు అన్యమత ఉద్యోగులని తిరుమల తిరుపతి దేవస్థానం సస్పెండ్ చేసింది. ఈ మేరకు శనివారం టీటీడీ ప్రకటన విడుదల చేసింది. టీటీడీలో పనిచేస్తున్న బి.ఎలిజర్, డిప్యూటీ- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (క్వాలిటీ- కంట్రోల్), ఎస్. రోసి, స్టాఫ్‌నర్స్(బర్డ్ ఆస్పత్రి), ఎం.ప్రేమావతి, గ్రేడ్ -1 ఫార్మసిస్ట్ (బర్డ్ ఆస్పత్రి), అదేవిధంగా డా.జి.అసుంత. ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీల్లో విధులు నిర్వహిస్తున్న ఈ నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు టీటీడీ అధికారులు తెలిపారు. సదరు నలుగురు ఉద్యోగులు క్రిస్టియన్ మతాన్ని అనుసరిస్తున్నారని.. అందుకు సంబంధించిన ఆధారాలు, వీరిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేశామని అధికారులు తెలిపారు. వీరు టీటీడీ ప్రవర్తనా నియమావళిని పాటించలేదని అన్నారు. హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తూ బాధ్యతారహితంగా వ్యవహరించారని చెప్పారు. ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికను, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సదరు నలుగురు ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేశామని టీటీడీ అధికారులు పేర్కొన్నారు.

## అక్రమ సంబంధంతో భర్తను కడతేర్చిన భార్య

### ఢిల్లీలో వెలుగుచూసిన మరో ఘటన

**న్యూఢిల్లీ, జూలై 19 :** ఇష్టంలేని పెళ్లిళ్లు, అక్రమ సంబంధాలు, అత్తింటిలో వేధింపులు వంటి కారణాలతో భార్యలు భర్తలను అడ్డు తొలిగించుకుంటున్న ఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి. తాజాగా దిల్లీలో ఇలాంటి హత్యే ఒకటి జరిగింది. మృతుడి కజిన్‌తో కలిసి నిందితురాలు ఈ దారుణానికి ఒడిగట్టింది. దిల్లీకి చెందిన సుస్మిత జులై 13న తన భర్త కరణ్‌దేవ్(36)కు కరెంట్ షాక్ తగిలిందని ఆసుపత్రికి తీసుకొచ్చింది. అతడిని పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు- ధ్రువీకరించారు. ఆమె చెప్పినట్టుగా దీన్ని ఓ ప్రమాదమని నమ్మిన కరణ్ కుటు-ంబసభ్యులు పోస్ట్‌మార్టం అవసరం లేదని చెప్పారు. కానీ, ఈ కేసులో సుస్మిత, మృతుడి బంధువు రాహుల్ తీరుపై అనుమానం వచ్చిన పోలీసులు మృతదేహాన్ని శవపరీక్షకు తరలించారు. అటు- కరణ్ సోదరుడికి కూడా అనుమానం వచ్చి సుస్మిత ఇన్‌స్టా చాటింగ్‌ను పరిశీలించాడు. అందులో ఆమె రాహుల్‌తో మర్డర్ ఎ÷-లాన్ గురించి చర్చించినట్లు- గుర్తించిన అతడు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాడు. దీంతో సుస్మిత, రాహుల్ మధ్య సంబంధం బయటపడటంతో పాటు- కరణ్‌ది సహజమరణం కాదని, హత్య అని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. కరణ్ అడ్డు తొలగించుకునేందుకు తొలుత నిందితులు భోజనంలో నిద్ర మాత్రలు ఇచ్చారు. తర్వాత అతడు స్పృహ కోల్పోయే వరకు ఎదురుచూశారు. మోతాదుకు మించి నిద్ర మాత్రలు వేసుకుంటే.. ఎంతసేపటిలో మరణం సంభవిస్తుందో కూడా వారు నెట్‌లో వెతికారు. ఆ మాత్రలు తీసుకున్నా కరణ్ ఊపిరి ఆగకపోవడంతో.. ప్రమాదంగా చిత్రీకరించేందుకు కరెంట్ షాక్ ఇచ్చారు. చాటింగ్ ద్వారా వెల్లడైన ఈ వివరాల ఆధారంగా పోలీసులు నిందితులను కస్టడీలోకి తీసుకున్నారు. దర్యాప్తులో ఆమె నేరాన్ని అంగీకరించినట్లు- పోలీసులు తెలిపారు. కరణ్ తనను డబ్బు కోసం వేధించేవాడని, దాంతో తాను తీవ్ర మనోవేదనకు గురయ్యానని ఆమె వెల్లడించింది. ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

- రోడ్లన్నీ జలమయంతో వాహనాదారుల ఇక్కట్లు
- నైతురి ప్రభావంతో భారీ వర్షాలకు అవకాశం



**హైదరాబాద్, జూలై 19 :** హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులు జలమయం అయ్యాయి. జవహర్‌నగర్‌లో రోడ్లపై భారీగా వరద ప్రవహిస్తోంది. శ్రీవేంకటేశ్వర కాలనీని వరద నీరు ముంచెత్తింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో మరోసారి కుండపోతగా వర్షం కురిసింది. జీడిమెట్ల, కొంపల్లి, సుచిత్ర, బాలానగర్, బోయినపల్లి, ఆల్వాల్, మల్కాజ్‌గిరి, మౌలాలి, బేగంపేట్, మలక్‌పేట్, చార్మినార్, ముషీరాబాద్, అబిడ్స్, కోటి, హిమాయత్ నగర్, కాచిగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, అమీర్ పేట్, అశోక్ నగర్, సికింద్రాబాద్, ఉప్పల్, ముషీరాబాద్, బంజారాహిల్స్, ఓయూ, తార్నాక, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కొత్తపేట, హయత్ నగర్, వనస్థలిపురం, ఎల్‌బీ నగర్, దిల్‌సుఖ్‌నగర్, చంపాపేట, సరూర్‌నగర్, గాజుల రామారం, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, మియాపూర్, లింగంపల్లి, బాచుపల్లి, హాఫీజ్‌పేట్, ఈసీఐఎల్, కప్రా, నేరేడ్‌మెట్, విద్యానగర్, నల్లకుంట తదితర ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. తీవ్ర వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే -టైమ్ కావడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నారు. రానున్న రెండు గంటల్లో నగరంలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసే అవకాశముందని ఏఐఃఈ పేర్కొంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకురాకూడదని.. ముఖ్యంగా వరదనీటితో నిండిన ప్రాంతాల్లో తిరగకూడదని హెచ్చరించింది. వర్షాల కారణంగా ఏమైన సమస్యలు తలెత్తితే వెంటనే 040-29555500, 9000113667 టోల్ ఫ్రీ నెంబర్లు కాల్ చేయాలని సూచించింది.

## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

### హైదరాబాద్ వాసులకు మంత్ర పొన్నం సూచన

**సిద్దిపేట, జూలై 19 :** హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుందని అన్నారు. హైదరాబాద్‌లో వర్షాలపై స్వయంగా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఎక్కడైనా ఇబ్బందుల ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్ వర్క్స్ ఇతర అధికారులను అప్రమత్తం చేసినట్లు- చెప్పారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 25 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జాప్యం లేకుండా త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.



## ఇంద్రకీలాద్రిపై 25నుంచి శ్రావణ సందడి

- నెలరోజుల పాటు శ్రావణ ఉత్సవాలు
- ఆగస్ట్ 8న వరలక్ష్మి వ్రత వేడుకలు

**విజయవాడ, జూలై 19 :** ఇంద్రకీలాద్రిపై త్వరలో శ్రావణ మాస సందడి మొదలుకానుంది. ఇందుకోసం ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే భక్తులకు ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టారు. శ్రీదుర్గామల్లేశ్వరస్వామివార్ల ఆలయంలో ఈ నెల 25 నుండి శ్రావణ మాస ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని నెలరోజుల పాటు- విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ఏడాదిలో శ్రావణ మాసం సందర్భంగా ఆలయంలో నిర్వహించనున్న ప్రత్యేక పూజలు, పవిత్రోత్సవాలకు సంబంధించిన తేదీలను ఆలయ అధికారులు విడుదల చేశారు. 25 నుంచి మొదలుకుని ఆగస్టు 23 వరకూ 'శ్రావణ' ఉత్సవాలు జరగనున్నాయి. శ్రావణమాసం రెండో వారం ఆగస్టు 8న వరలక్ష్మి వ్రతం వేడుకలు జరుగనున్నాయి. ఈ రోజున దుర్గమ్మ వరలక్ష్మిదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. ఆగస్టు 8వ తేదీ నుంచి శ్రావణ శుద్ధ చతుర్ధశి శుక్రవారం ఆగస్టు 10 వరకు మూడురోజులపాటు- పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాలు జరిగే 3 రోజులూ శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్లకు నిర్వహించే అన్ని ప్రత్యక్ష, పరోక్ష సేవలను నిలిపివేస్తారు. 11వ తేదీ నుంచి యథావిధిగా అన్ని ఆర్జిత సేవలు కొనసాగుతాయి. ఆగస్టు 16వ తేదీన కృష్ణాష్టమిని పురస్కరించుకుని దుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తారు. ఆగస్ట్ 23వ తేదీన ఆలయ ప్రాంగణంలో ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలు జరుగుతాయని ఆలయ వైదిక కమిటీ- వెల్లడించింది. ఈ వ్రతాలకు సంబంధించిన దరఖాస్తులను ఆలయ ప్రాంగణంలో రెండు, మూడు రోజుల పాటు- భక్తులకు అందజేస్తారు.

## చురుకుగా నైరుతి రుతుపవనాలు

### తెలంగాణలో పలుచోట్ల వర్షాలు

**హైదరాబాద్, జూలై 19 :** నైరుతి రుతు పవనాల ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండ్రోజులు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణకేంద్రం సంచాలకురాలు కె.నాగరత్న తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మరో ఐదురోజులపాటు- మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. ఈ ఐదు రోజులు ఎల్లో అలర్ట్, మూడో రోజు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. తెలంగాణలోని వికారాబాద్, రంగారెడ్డి, ములుగు, భద్రాద్రి, జయశంకర్, జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది షెడ్యూల్ కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ ఆశించిన వర్షాలు కురవలేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు వేసి వర్షం కోసం ఎదురుచూశారు. వర్షాలు కురవాలని పూజలు చేశారు. ఎట్టకేలకు వరుణ దేవుడు కరుణించాడు. తెలంగాణలో కుండపోత వానలు కురుస్తున్నాయి. శుక్రవారం అత్యధిక వర్షపాతం నమైదైంది. ఆకాశానికి చిల్లుపడినట్లుగా కుండపోత వానలు కురిశాయి. రోడ్లు కాలువలను తలపించాయి. లోతట్టు- ప్రాంతాలు జలమయమయ్యాయి. చెరువులు, కుంటలు జలకళను సంతరించుకుంటున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ గుడ్ న్యూస్ అందించింది. తెలంగాణలో ఇక విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాలు తిరిగి యాక్టివ్ అయినట్లు- తెలిపింది. మరో రుతుపవన ద్రోణి ఏర్పడే అవకాశం ఉందని.. మరో ద్రోణి ఏర్పడితే భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాబోయే నాలుగు రోజుల పాటు- తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురువను న్నట్లు- తెలిపింది. ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న రుతుపవన ద్రోణి.. దక్షిణ కోస్తా మీదుగా కొనసాగుతున్న ఉపరితల చక్రవహాక ఆవర్తనం.. నేడు తెలంగాణ తీరానికి దగ్గరగా ద్రోణి.. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో నేడు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. భారీ వర్షాలు కురిసే అవకాశం.. ఉండడంతో హైదరాబాదీలు అలెర్ట్ గా ఉండాలని ఐఎండీ సూచన.. జీహెచ్ఎంసీ.. డీఆర్ఎఫ్ తో పాటు- సంబంధిత అధికారులను అలెర్ట్ చేసింది.

## సంపాదకీయం

# మాయమవుతున్న మానవ విలువలు!



మాయమవుతున్నడమ్మా.. మనిషన్న వాడు అన్న చందంగా మన సమాజాం తయారయ్యింది. హత్యలు, హత్యాచారాలు,అకృత్యాలు నిత్యకృత్యం అయ్యాయి. అమ్మాయిలు కనిపిస్తే అత్యాచారం చేసి చంపేస్తున్నారు. కాలేజీలకు వెళ్లాలంటేనే భయంకర పరిస్థితులు ఉన్నాయి. తోటి విద్యార్థి లేదా పాఠాలు చెప్పే టీచర్లు ఎవరు కాటేస్తారో తెలియని పరిస్థితి ఉంది. అత్యాచారంతో పాటు ఏకంగా హత్యలు చేసేస్తు న్నారు. ప్రతిఘటించినా కిరాతకంగా చంపేస్తున్నారు. మృగాళ్ల రాక్షసప్రవృత్తి మితిమీరి పోతోంది. భర్తలను చంపే భార్య..భార్యలను చంపే భర్తలు..ప్రేమ పేరుతో చంపే కుర్రాళ్లు..ఒంటరిగా వెళ్ళిన అమ్మాయిని కాపుకాసి ఎత్తుకెళ్లు హత్యాచారం చేయడం వంటివన్నీ నిత్యం చూస్తున్నాం. ఉపాధ్యాయ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడే వేధింపులకు పాల్పడితే..; కళాశాలకు వెళ్లిన విద్యార్థిని విగతజీవిగా తుప్పల్లో పడి ఉంటే ... మహిళలకు ఇంకేం భద్రత ఉన్నట్లు... భర్తలను వదించుకునే భార్యల క్రమసంఖ్య పెరుగు తోంది. ప్రియుడి మోజుల చంపేవారు కొందరు....ప్రియురాలి కోసం భార్యలను వదిలించుకునే వారు మరికొందరు... ఆస్తుల పంచాయితీల్లో అన్నాతమ్ములమనే భావన పోతోంది. అన్నను తమ్ముడు చంపడమో..తమ్ముడిని అన్నను చంపడమో మామూలు విషయం అయ్యింది. మద్యానికి బానిసలై తల్లిదండ్రులను కడతేరుస్తున్నారు. తల్లులను, తండ్రులను కడతేర్చడానికి వెనకాడడం లేదు. ఇలా దేశంలో ఎక్కడ చూసినా రోజుకు డజన్ల కొద్దీ సంఘటనలు వినాల్సి వస్తోంది. పోలీసులు అన్నా..జైలు అన్నా భయం లేకుండా పోతోంది. కొన్ని రోజులు జైలుకు వెళ్లి వద్దాంలే అన్న ధోరణి కనిపిస్తోంది. జైలుకు వెళతామన్న జ్ఞానం లేకుండా కడతేరు స్తున్నారు. ఇక అత్యార ఘటనలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ కూతరు ప్రియుడితో కలసి తల్లిని హత్య చేయించింది. వరంగల్‌లో ప్రియురాలు మోజులో పడి భార్యను నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల ఓ డెంటిస్ట్ ఆత్మహ్తాయ చేసుకుంది. ఇలా ఒకటనికాదు..వందలకొద్దీ అనేక ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో పడిపోతున్న విలువలు, పెరుగుతున్న విష సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

కోల్‌కతాలో వరుస హత్యాచార ఘటనలు..ఆందోళన కలిగించాయి. కోల్‌కత్తా లాకాలేజీ విద్యార్థినిపై సహ విద్యార్థుల అత్యాచారం,ఐఐఎం విద్యార్థినిపై కళాశాల హాస్టల్లోనే అఘాయిత్యం జరిగాయి. బెంగాల్‌లో అధికార పార్టీకి చెందిన విద్యార్థి సంఘం నాయకులు ఈ దుర్మార్గం వెనుక ఉన్నారని వార్తలు వచ్చాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పటల్లో జూనియర్ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు గురి కావడం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. జాతీయ నేర నివారణ విభాగం గణాంకాల ప్రకారం.. దేశంలో రోజుకు 86 అత్యాచారాలు నమోదవుతున్నాయి. ఇందులో 90 శాతం దారుణాలు తెలిసిన వ్యక్తుల ద్వారానే జరుగు తుండడం గమనార్హం. బాధితుల్లో 10 శాతం మంది 18ఏళ్ల లోపు వారు కాగా, 66శాతం మంది 18–30 ఏళ్ల లోపువారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న హత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నారు. దేశంలో,రాష్ట్రంలో విద్యార్థినులపై జరుగుతున్న దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజికంగా, శాంతిభద్రతల పరంగా మన వెనుక బాటుతనాన్ని, పాలకుల నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణులను ఎత్తి చూపుతు న్నాయి. చదువుకునే చోట విద్యార్థినులకు తగిన భద్రత కరువైన సంఘటనలు ఇటీవల అనేకం వెలుగు చూశాయి. విద్యా నైపుణ్యాలను అందించి, వికాసానికి తోడ్పాడాల్సిన విద్యాలయ ప్రాంగణాలు కూడా అమ్మాయిల పట్ల అభద్రతా వలయాలుగా మారటం విచారకరం. ఒడిషాలో బిఇడి విద్యార్థిని ... తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న అధ్యాపకుడి మీద ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణం. బాధితురాలి ఆవేదనపై సంబంధిత అధికారులు, పోలీసులు తగు విధంగా స్పందించనప్పుడు – అది వేధించేవాడికి మరింత బలమవుతుంది. ధైర్యాన్ని కూడగట్టుకొని ఫిర్యాదు చేసిన బాధితురాలి ఆత్మస్థయిరాన్ని దెబ్బ తీస్తుంది. ఈ దుస్థితే భవిష్యత్తు లో ఉపాధ్యాయినిగా ఎదగాల్సిన విద్యార్థిని బలన్మరణానికి దారి తీసింది. ఫిర్యాదు చేసినప్పుడు స్పందించని కళాశాల యాజమాన్యంపైనా, అధికారుల పైనా ఒడిశాలో పెద్దఎత్తున నిరసన వ్యక్తమవు తోంది. విద్యార్థి సంఘాలు గురువారం రాష్ట్ర బంద్ పాటించాయి.

కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని కళాశాలకు వెళ్లి, గండికోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించింది. ఏం జరిగిందో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులు... తమను ల్యాబ్ అసిస్టెంటు, మరో ముగ్గురు సిబ్బంది లైంగిక వేధింపులకు గురి చేస్తున్నట్టు– ఫిర్యాదు చేశారు. ఏలూరులోని స్పోర్ట్స్ అథారిటీ– ఆఫ్ ఇండియా కేంద్రంలో క్రీడాకారిణుల పట్ల కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు– గత నెలలో వచ్చిన వార్తలు సంచలనం కలిగించాయి. చదువుకున్న చోట, శిక్షణ పొందుతున్న చోట విద్యార్థినులకు రక్షణ లేకపోవటం అత్యంత విచారకరం. తమ మాట వినకుంటే భవిష్యత్తుకు నష్టం కలిగి స్తామన్న బెదిరింపులతో కొంతమంది శిక్షకులు, అధ్యాపకులు, సిబ్బంది వికృత చేష్టలకు పాల్పడడం నిత్య కృత్యంగా మారుతోంది. ఇలాంటి వాటిపై కొద్దిపాటి సమాచారం తమ దృష్టికి వచ్చినా యాజమాన్యాలూ, అధికారులూ తక్షణ చర్యలు తీసుకోవాలి. ఏ పేరుతో ఆలస్యం చేసినా అది దుర్మార్గుల దుశ్చేష్టలకు ఊతమిచ్చి నట్టే అవుతుంది. అలాగే, నేర నిరూపణ చేయటంలోనూ పోలీసు యంత్రాంగం తరచూ విఫలమ వుతోంది. సంచలనం కలిగించిన ఆయేషా, రిషితేశ్వరి ఉదంతాలు రెంటిలోనూ నిందితులకు శిక్ష పడలేదు. దర్యాప్తులో చోటు– చేసుకునే వైఫల్యాలు కూడా నేర ప్రవర్తకులకు పరోక్ష ధైర్యాన్నిస్తాయి. ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే కఠిన శిక్షలు విధాల్సిందే. మరణశిక్షలకు సైతం వెనకాడరాదు. అలాగే చిన్నప్పటి నుంచే విలువలతో కూడా పాఠ్యాం శాలు బోధించాలి. మన కుటంబ వ్యవస్థ గురించి బోధనలు జరగాలి. హితోపదేశాలకు సంబంధించిన పాఠాలు చెప్పాలి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లుగా మన పాఠ్యాంశాలను మార్చుకోవాల్సి ఉంది. ఉరుకులు పరుగుల జీవితంలో పిల్లల నడవడిని తల్లదండ్రులు పట్టించుకోవడం లేదు. మళ్లీ మన విద్యావి ధానం, విలువలు, సంస్కృతి తదితర అంశాలనో బోధనగా చేర్చి మార్పునకు కృషిచేయాల్సి ఉంది. సమజాంలో టీచర్లు ముందుగా మారాలి. రాజకీయ నాయకులు, మేధావులు ఉత్తమ విద్యావిధానం కోసం పాటుపడాలి. అప్పుడే కొంతయినా మార్పు రాగలదు.

# 2027 నాటికి మూడో అతి పెద్ద ఆర్థికశక్తిగా భారత్

## కేంద్ర హెూంమంత్రి అమిత్ షా



**ఉత్తరాఖండ్ :** ఎన్డీఏ పాలనలో భారత్ ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ.. వేగంగా ముందుకు వెళ్తోందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. 2027 నాటికి దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రపుర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగిస్తూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. 2014లో భాజపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దేశంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. పదేళ్లలో దేశాభివృద్ధిలో 60శాతం పెరుగుదల చోటు చేసుకుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 45వేల కిలో మీటర్ల రైల్వే లైన్లు, రోడ్లు నిర్మించామని అమిత్ షా అన్నారు. ప్రధానిగా ఉన్న సమయంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ దేశాన్ని 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చితే.. మోదీ దానిని నాలుగో స్థానానికి తీసుకువచ్చారన్నారు. త్వరలో భారత్‌ను ప్రపంచంలోనే మూడో ఆర్థిక శక్తిగా మార్చేందుకు తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెడతానని ప్రధాని మోదీ ప్రతిజ్ఞ చేశారని.. దానికోసం తామందరం పని చేస్తున్నామని అన్నారు. దేవభూమిగా పేరుగాంచిన ఉత్తరాఖండ్‌కు రానున్న రోజుల్లో ప్రపంచం నలుమూలల నుంచి అనేక మంది పర్యాటకులు వచ్చేలా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. దేశ ఆర్థిక వృద్ధిని తెలియజేసే ఐఎంఎఫ్ అంచనాలను ఉటంకిస్తూ.. అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే ప్రపంచ ఆర్థిక ర్యాంకింగ్స్‌లో మనకంటే ముందు ఉన్నాయని అమిత్ షా అన్నారు. ఇదే విధంగా మనం ముందుకు సాగితే మరో మూడేళ్లలో జర్మనీని దాటుకొని.. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని పేర్కొన్నారు. ఇందుకోసం మూలధన వ్యయాల పెంపు, సులభతర వ్యాపార నిర్వహణ, దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచంలోని వివిధ కంపెనీలను ఆహ్వానించడం మొదలైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# రూ.14లక్షల కోట్లతో.. చైనా 'మెగా డ్యామ్' పనులు ప్రారంభం



**చైనా :** ప్రపంచంలోనే అత్యంత భారీ జల విద్యుత్తు ప్రాజెక్టు నిర్మాణాన్ని చైనా ప్రారంభించింది. శనివారం మొదలైన ఈ ప్రాజెక్టు పనుల కార్యక్రమంలో చైనా ప్రధాని లీ కియాంగ్ పాల్గొన్నారు. టిబెట్‌లోని యార్లంగ్ జాంగ్బో నదిపై చేపడుతోన్న ఈ వివాదాస్పద ప్రాజెక్టు కోసం డ్రాగన్ దాదాపు 1.2 ట్రిలియన్ యువాన్‌లు (సుమారు రూ.14లక్షల కోట్లు) ఖర్చు పెట్టనున్నట్లు అంచనా. ఈ ప్రాజెక్టుపై భారత్, బంగ్లాదేశ్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ డ్రాగన్ మాత్రం మొండిగా ముందుకు పోతున్నట్లు కనిపిస్తోంది. 'చైనా యాజియాంగ్ గ్రూపు' పేరుతో కొత్తగా ఓ సంస్థను ఏర్పాటు చేసి.. ఈ ప్రాజెక్టు బాధ్యతలు దీనికి అప్పజెప్పినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టులో మొత్తం ఐదు డ్యామ్‌లు ఉండనున్నాయి. టిబెట్‌లోని నైంగ్చీ నగరంలో.. భారీ స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా దీన్ని చేపడుతున్నారు. ఈ విద్యుత్‌ను బయటకే సరఫరా చేయనున్నప్పటికీ స్థానిక అవసరాలకు కూడా కొంతమేర వినియోగించనున్నట్లు సమాచారం.

### ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్టు..

భారీ ఖర్చుతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు.. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనదిగా నిలువనుంది. దీనిద్వారా ఏటా 300 బిలియన్ కిలోవాట్–అవర్స్ విద్యుత్తును ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం. ఇది చైనా గతంలో నిర్మించిన ప్రపంచంలో అతిపెద్దదైన త్రీగోర్జెస్ డ్యామ్‌కన్నా మూడురెట్లు భారీది. బ్రహ్మపుత్ర నది 'గ్రేట్ బెండ్'గా పిలిచే భారీ వంపు ప్రాంతంలో రెండువేల మీటర్ల దిగువకు ప్రవహిస్తుంది. స్వల్పదూరంలో నిటారుగా పడటంవల్ల అక్కడ జల విద్యుత్తు ఉత్పత్తికి అవకాశాలున్నాయి.

### భారత్ ఆందోళన వ్యక్తం చేసినా..

హిమాలయాల్లో టిబెట్ నుంచి అరుణాచల్‌ప్రదేశ్‌కు నది గమనంలో వంపు తిరిగే చోట ఈ డ్యామ్‌ను నిర్మిస్తున్నారు. భారీ డ్యామ్ నిర్మాణం వల్ల ఇక్కడి భౌగోళిక ప్రదేశానికి, పర్యావరణానికి తీరని నష్టం కలగవచ్చనే అభిప్రాయాలున్నాయి. దీనివల్ల అరుణాచల్‌తోపాటు అస్సాం రాష్ట్రాలపై ప్రతికూల ప్రభావం పడుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ రెండు దేశాల మధ్య సంఘర్షణ సంభవిస్తే చైనా ఈ డ్యామ్ నుంచి ఒక్కసారిగా భారీ పరిమాణంలో నీటిని విడుదలచేస్తే అక్కడి భూభాగాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది.

### మొండిగా ముందుకు..

దీనిపై భారత విదేశాంగ ఇటీవల స్పందిస్తూ.. ఈ ప్రాజెక్టుపై పర్యవేక్షణ కొనసాగిస్తామని, తమ దేశ ప్రయోజనాలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఎగువ ప్రాంతాల్లో నిర్మించే ప్రాజెక్టుల వల్ల దిగువన ఉన్న ప్రాంతాలకు హాని కలగకుండా చూసుకోవాలని చైనాకు సూచించింది. ఈ నేపథ్యంలో తన నిర్ణయాన్ని సమర్థించుకున్న చైనా.. ఈ ప్రాజెక్ట్ విషయంలో అనేక శాస్త్రీయ అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని, భారత్, బంగ్లాదేశ్‌లపై ఎటువంటి ప్రతికూల ప్రభావం చూపదని తెలిపింది. భారత్‌లో నదీ ప్రవాహంపై ఎలాంటి ప్రభావం ఉండదని పేర్కొంది.


# 'పాక్' బుద్ధి వంకరే.. హైజాకర్లను రక్షించేందుకు ఏకంగా చట్టసవరణ



**పాకిస్థాన్ :** ఉగ్రమూకలను పెంచి పోషిస్తోన్న పాకిస్థాన్ ఇప్పుడు మరో దుస్సాహసానికి ఒడిగట్టింది. ఉగ్రవాదులకు, హైజాకర్లకు ఆశ్రయం కల్పించిన వారికి మరణశిక్షను రద్దు చేసింది. ఈ మేరకు ఏకంగా చట్టంలో సవరణలు చేసింది. దీనికి సంబంధించిన బిల్లుకు పాక్ సెనెట్ తాజాగా ఆమోదముద్ర వేయడం గమనార్హం. పాక్ పీనల్ కోడ్ చట్టాల ప్రకారం.. హైజాకింగ్‌కు పాల్పడిన వ్యక్తికి ఉద్దేశపూర్వకంగా ఆశ్రయం కల్పిస్తే గరిష్ఠంగా మరణశిక్ష ఎదుర్కొంటారు. ఇక, బహిరంగంగా మహిళపై బలప్రయోగం చేసి ఆమెను వివస్త్రను చేస్తే గతంలో ఏడేళ్ల జైలు శిక్ష ఉండేది. 1983లో జనరల్ జియా ఉల్‌హక్ పాలనలో దాన్ని మరణశిక్షగా మార్చారు. అయితే, ఈతరహా నేరాల్లో శిక్షను తగ్గించాలని పాకిస్థాన్‌లో కొంతకాలంగా డిమాండ్లు మొదలయ్యాయి. ఈక్రమంలోనే తాజాగా క్రిమినల్ చట్ట సవరణ బిల్లు 2025ను తీసుకొచ్చారు. అందులో హైజాకర్లకు ఆశ్రయం కల్పించడం, మహిళలను బహిరంగంగా వివస్త్రను చేయడం వంటి నేరాల్లో దోషులుగా తేలిన వారికి శిక్షలను తగ్గిస్తూ ప్రతిపాదనలు చేశారు. ఇందుకు పాక్ సెనెట్ ఆమోదం తెలిపింది. ఈ నేరాలకు మరణ శిక్షలను తొలగించి.. దాని స్థానంలో దోషులకు యావజ్జీవ కారాగార శిక్ష విధించేలా చట్టంలో మార్పులు చేసింది. అత్యంత తీవ్రమైన నేరాల్లో మాత్రమే మరణశిక్ష విధించేలా సవరణ బిల్లును రూపొందించింది. త్వరలోనే ఈ బిల్లు చట్టరూపం దాల్చనుంది. అయితే, దీనిపై విపక్షాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమైనా పాక్ ప్రభుత్వం వాటిని పరిగణనలోకి తీసుకోలేదు. పాకిస్థాన్ ఉగ్రవాదులకు స్వర్గధామంగా ఉంటోన్న సంగతి తెలిసిందే. ఇటీవల పహల్గాం ఉగ్రదాడితో ఇది మరోసారి బహిర్గతమైంది. భారత్‌లో పలు మారణహెూమాలకు కారణమైన లష్కరే తొయ్యిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్ర ముఠాలు పాక్ గడ్డ నుంచే తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. లష్కరే అధినేతను జైల్లో పెట్టామని దాయాది చెబుతున్నప్పటికీ.. అతడికి అక్కడ రాచమర్యాదలు అందుతున్నట్లు నిఘా వర్గాల సమాచారం. ఇక, జైషే చీఫ్ మసూద్ అజార్‌కు స్వయంగా పాక్ ప్రభుత్వమే పటిష్ట భద్రతను కల్పిస్తున్నట్లు ఇటీవల పలు కథనాలు వెలువడ్డాయి.

# బోల్సొనారోపై ఆంక్షలు..

## బ్రెజిల్ 'జడ్జి' వీసా రద్దు చేసిన అమెరికా



**బ్రెజిల్ :** బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సొనారో కాలి చీలమండకు ఎలక్ట్రానిక్ పర్యవేక్షక పరికరాన్ని అమర్చి ఆయన కదలికల్ని గమనించాలని ఆ దేశ సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ చర్యలపై అమెరికా దీటుగా స్పందించింది. బోల్సొనారోపై ఆంక్షలు విధించిన బ్రెజిల్ న్యాయమూర్తి వీసా రద్దు చేసింది. అంతకుముందు ట్రంప్ స్పందిస్తూ.. తన మిత్రుడైన బోల్సొనారో పట్ల బ్రెజిల్ న్యాయవ్యవస్థ అన్యాయంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. మాజీ అధ్యక్షుడు బోల్సొనారోపై బ్రెజిల్ సుప్రీం ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారని అమెరికా విదేశాంగమంత్రి మార్కో రుబియో ఆరోపించారు. న్యాయస్థానం చర్యలు బ్రెజిలియన్ల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమే కాకుండా అమెరికన్లను లక్ష్యంగా చేసుకునే ప్రయత్నమేనని మండిపడ్డారు. బోల్సొనారోపై ఆంక్షలు విధించిన జడ్జితోపాటు ఆయనకు మద్దతుగా నిలిచిన న్యాయమూర్తులు, వారి కుటుంబ సభ్యులకు కూడా వీసా ఆంక్షలు వర్తిస్తాయని స్పష్టం చేశారు. 2022 ఎన్నికల్లో ఓటమిని అంగీకరించని బోల్సొనారో.. ఆ ఎన్నికలు రద్దు చేసి తిరుగుబాటు చేసేందుకు కుట్ర పన్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో సుప్రీం ఫెడరల్ కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రాత్రిపూట ఇల్లు విడిచి వెళ్లకూడదని, విదేశీ రాయబారులతో మాట్లాడ రాదని న్యాయస్థానం ఆదే శించింది. అలాగే సోషల్ మీడియా వినియోగించరా దని, తన కుమారుడు ఎడ్వ ర్డో బోల్సొనారోతో పాటు విచారణ ఎదుర్కొంటున్న ఇతర నిందితులతోనూ మా ట్లాడకూడదని ఆజ్ఞాపిం చింది. ఆయన నివాసం, పార్టీ కార్యాలయాల్లో సోదా లకు అనుమతించిన న్యాయ స్థానం.. యాంకిల్ మానిటర్‌ను ధరించాలని పేర్కొంది. కోర్టు ఆదేశాల మేరకు తన కాలికి ఎలక్ట్రానిక్ పర్యవేక్షక యంత్రాన్ని అమర్చుకున్న మాజీ అధ్యక్షుడు.. ఇది తనకు జరిగిన తీవ్ర అవమానమని వ్యాఖ్యానించారు.

# వ్యక్తి హత్యకు సుపారీ ఇచ్చి..

## ప్రియుడితో కలిసి దొరికిపోయిన మహిళ

**అనకాపల్లి :** వ్యక్తి హత్యకు ఓ మహిళ సుపారీ ఇచ్చి దొరికిపోయింది. ఈ ఘటన అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం తిమ్మాపురంలో చోటుచేసుకుంది. ప్రియుడితో కలిసి నలుగురికి మహిళ సుపారీ ఇచ్చింది. సుపారీ బృందం మరో వ్యక్తిపై దాడి చేయడంతో ఈ బాగోతం బయటపడింది. మహిళ, ఆమె ప్రియుడితో పాటు మరో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈకేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ మోహనరావు మీడియాకు వెల్లడించారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్.రాయవరానికి చెందిన మేడిశెట్టి నూకేశ్వరికి తునికి చెందిన వ్యక్తితో గతంలో వివాహమైంది. మూడేళ్ల క్రితం భర్తతో విడిపోయింది. అయినప్పటికీ తరచూ వాళ్లిద్దరి మధ్య గొడవలు జరిగేవి. దీంతో న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో నూకేశ్వరికి ఓ ఛానల్‌లో పనిచేసే విలేకరి పోలీసుల ద్వారా సమస్య పరిష్కరిస్తానని నమ్మించి ఆమె వద్ద నుంచి రూ.లక్ష నగదు, 6.5 తులాల బంగారం తీసుకున్నాడు. తరువాత విలేకరితో నూకేశ్వరికి గొడవ జరిగింది. బంగారం, నగదు వెనక్కి ఇవ్వాలని కోరగా.. ఆయన ఇవ్వకపోవడంతో అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పాటు నూకేశ్వరికి పైడిరాజు అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉందని అతడి భార్యకు విలేకరి చెప్పాడు. దీంతో రెండు కుటుంబాల మధ్య గొడవ జరిగింది. ఈ గొడవలకు కారణమైన విలేకరిని హత్య చేయించాలని నూకేశ్వరి, పైడిరాజు పన్నాగం పన్నారు. తుని ప్రాంతానికి చెందిన కిరాయి రౌడీలు సాకాడ్ అలియాస్ శ్యామ్, కిసరపూడి జాను ప్రసాద్, రాయని రాజ్‌కుమార్‌తో రూ.లక్షకు ఒప్పందం చేసుకున్నారు. ఈ నెల 11న ముగ్గురు కిరాయి రౌడీలకు విలేకరి ఇంటిని నూకేశ్వరి, పైడిరాజు చూపించారు. రౌడీలు అదే రోజు రాత్రి మద్యం సేవించి విలేకరి ఇంటి పక్కన ఉన్న నాగేశ్వరరావు అనే వ్యక్తిపై రాడ్డుతో దాడి చేశారు. ఈ ఘటనలో నాగేశ్వరరావుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. పని పూర్తి చేశామని.. డబ్బు ఇవ్వాలని నూకేశ్వరిని రౌడీలు కోరారు. తాము చెప్పిన వ్యక్తిని కాకుండా మరో వ్యక్తిపై దాడి చేశారని.. డబ్బులు ఇవ్వబోమని ఆమె చెప్పారు. రెండోరోజు ఆ పని పూర్తిచేస్తామని విలేకరి ఇంటికి వెళ్లేందుకు సిద్ధమవుతున్న నిందితులను సీఐ రామకృష్ణ, ఎస్సై విభీషణరావు సిబ్బందితో వెళ్లి పట్టుకున్నారు. వారిని విచారించగా కిరాయి హత్య గురించి తెలిపారు. దీంతో నూకేశ్వరి, పైడిరాజుతో పాటు కిరాయి రౌడీలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. వారం రోజుల్లోనే కేసును ఛేదించిన సిబ్బందిని ఆయన అభినందించారు. తీవ్రంగా గాయపడిన నాగేశ్వరరావు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.



# 300కుపైగా డ్రోన్లతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా

**కీవ్:** కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు కొనసాగుతున్నప్పటికీ.. ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగిస్తోంది. తాజాగా మాస్కో.. కీవ్‌పై 300కి పైగా డ్రోన్లు, 30 క్షిపణులతో విరుచుకు పడినట్లు ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. దాడిలో అనేక నివాస భవనాలు, ఆస్పత్రులు, వాహనాలు ధ్వంసమైనట్లు పేర్కొన్నారు. భవనాల శిథిలాల కింద అనేక మంది ప్రజలు చిక్కుకున్నారని.. వారిని బయటకు తీసుకొచ్చేందుకు భద్రతా బలగాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామ న్నారు. రష్యన్ దళాలు ఉక్రెయిన్‌లోని ఒడెసా నగరంపై 20కి పైగా డ్రోన్లు, పదుల సంఖ్యలో క్షిపణులు ప్రయోగించడంతో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్ర గాయాలపాలైనట్లు ఆ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. భారీ ఆస్తి నష్టం సంభవించిందని.. ఈశాన్య సుమీ ప్రాంతంలో కీలకమైన మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని తెలిపారు. యుద్ధం సమయంలో తమకు అండగా ఉంటూ.. ఆయుధాలను సరఫరా చేస్తున్న మిత్ర దేశాలకు కృతజ్ఞతలు తెలిపారు.

### కీవ్‌కు ఆయుధాలను పంపిన ఆస్ట్రేలియా

రష్యాతో జరుగుతున్న యుద్ధాన్ని ఎదుర్కోవడానికి ఉక్రెయిన్‌కు.. ఆస్ట్రేలియా ఆయుధ సహాయం చేస్తోంది. ఇందులో భాగంగా శనివారం కీవ్‌కు అబ్రమ్స్ ట్యాంకులను అందజేసింది. ఇతర సామగ్రిని రాబోయే నెలల్లో పంపనున్నట్లు ఆస్ట్రేలియా రక్షణ మంత్రి రిచర్డ్ మార్లెస్ పేర్కొన్నారు. మాస్కో, కీవ్‌పై చేస్తున్న చట్టవిరుద్ధమైన, అనైతిక దండయాత్రకు వ్యతిరేకంగా తాము ఈ సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు



## మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆర్టిస్ట్రీ షో ఆభరణాల ప్రదర్శన

**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:** మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూంలో ప్రవేశపెడుతుంది ఆర్టిస్ట్రీ షో బ్రాండెడ్ జ్యువలరీ ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన. ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు జాతి రత్నాభరణాలను ప్రదర్శిస్తుంది. ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడినవి. నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తూ, ఈ షో యొక్క సందేశం ఆభరణంలో ప్రతి కళ ని బలపరుస్తాయి. ఈ ఆర్టిస్ట్రీ షోని ముఖ్య అతిధులు వినియోగదారులు, శ్రేయోభిలాషులు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరించిన వజ్రాభరణాలు, వివాహం పార్టీ సంబరాల కోసం,"ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, "ప్రెష్యా" జాతిరత్నాభరణాల సముదాయం, "ఎత్నిక్స్"హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు,"జోల్" అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకుంటాయి, డివైన్ భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం"స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చారు. ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూంలో 19 జూలై నుండి 27 జూలై, 2025 వరకు నిర్వహించబడుతుంది. ఈ "ఆర్టిస్ట్రీ షో" సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందండి. బంగారు ఆభరణాల, రత్నాభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 30% తగ్గింపు, వజ్రాభరణాల వజ్రాల విలువపైహో0% వరకు తగ్గింపు పొందండి. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, వజ్రాభరణాల మార్పిడి పై 100 శాతం విలువ, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హుడ్ బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.



## ఎమ్మెల్యే కుంభం కు వినతి పత్రం అందజేసిన తాజ్ పూర్ గ్రామస్తులు

**భువనగిరి రాజముద్ర న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామస్తులు శ్రీ శ్రీ శ్రీ లింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ ని గ్రామంలో ఎవరి ప్రమేయం లేకుండా దేవాదాయ శాఖ అధికారులు నూతన కమిటీని వేశారని అట్టి కమిటీని రద్దుచేయాలని తాజ్ పూర్ గ్రామస్తులు, బి ఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎవరికి తెలవకుండా ఎవరి ప్రమేయం లేకుండా శ్రీ శ్రీ లింగేశ్వర స్వామి దేవాలయం కమిటీని వెయ్యడం చాలా దారుణమని అన్నారు. అట్టి కమిటీని తక్షణమే రద్దుచేసి గ్రామంలోని అందరి అభిప్రాయం తీసుకొని నూతన కమిటీని వేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగరాజు, గిరిబాబు మైసయ్య వెంకటేష్ గోవర్ధన్ కిరణ్ సందీప్, రామకృష్ణ, మధు,కృష్ణ రాములు నరసింహ రాజు కొండల్ భాస్కర్ మహేష్ నరసింహ రమేష్ బాలయ్య పోచయ్య శంకరయ్య యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలలో పరీక్షలు ఉన్న ప్రజలు ఇబ్బందులో...?

- రిపోర్టు ప్రింటింగ్ కోసం కిరాణా షాపుల్లో పేపర్ కొనుగోలు చేస్తున్న బాధితులు
- ప్రింటింగ్ కోసం పేపర్లు లేవంటున్న ఆస్పత్రిలో సిబ్బంది
- సంబంధిత అధికారుల పర్యవేక్షణ ఉందా...?



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రులలో పేద ప్రజల కోసం ప్రభుత్వం ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహిస్తూ ఉంటే కొన్ని ఆసుపత్రిలో మాత్రం పేపర్లు లేక ప్రింటింగ్ బయటే తీసుకోమని ఆస్పత్రి సిబ్బంది తెలుపుతున్నారని జిల్లా పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. వికారాబాద్ జిల్లా పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచిత వైద్యముతో పాటు ఉచిత రక్త పరీక్షలు నిర్వహిస్తున్నరు. ప్రైవేటు డయాగ్నస్టిక్ సెంటర్లలో పరీక్షలు చేయించుకోలేని స్థితిలో ఉన్నటువంటి వారికోసం, ప్రజలందరికీ కోసం ఉచిత రక్త పరీక్షలు చేస్తున్న రిజల్ట్ వచ్చిన తర్వాత రిపోర్టు ఇవ్వమని ల్యాబ్ టెక్నీషియన్ ను అడిగితే ఆసుపత్రిలో ప్రింటింగ్ ఇవ్వడానికి పేపర్ లు లేవని కొన్ని ప్రాథమిక ఆస్పత్రి సిబ్బంది తెలపడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల కోసం ఇంత ఖర్చు పెడుతున్నా ఈ చిన్న విషయంలో నిర్లక్ష్యం వహిస్తుందా అర్థం కావడంలేదని సంకోచిస్తున్నామ న్నారు. రిపోర్ట్ కావాలంటే బయట కంప్యూటర్ దగ్గర తీసుకోవాలని, లేదంటే ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రింట్ అవుట్ ఇవ్వాలంటే వైట్ పేపర్లు బాధితులు తెచ్చుకో వాలని తెలపడం జరుగుతుందన్నారు. అన్ని విధాలుగా ప్రభుత్వం పేద ప్రజల కోసం ఇంత చేస్తున్న పేపరు అందించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత చిన్న విషయంలో సంబంధిత అధికారులకు ఈ విషయం తెలుసా తెలవదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రుల తనిఖీ విష యంలో ఇటువంటి చిన్న వాటిని ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకో వాలని బాధితులు కోరారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో సామాన్య ప్రజలకు అందించవలసిన కనీస వసతులు ఉండే విధంగా చూడాలని కోరారు.

## విద్యార్థుల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థుల సమస్యల పట్ల నిర్లక్షం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని వికారాబాద్ జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వసతి గృహాల్లో అధికారుల సందర్శన, గురుకుల పాఠశాలల్లో సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, వన మహోత్సవం, నర్సరీల నిర్వహణ, సన్న బియ్యం అందుబాటు తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి వసతి గృహాలను సందర్శించి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. గురుకుల పాఠశాలల నిర్వహణ, మేనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలకు గురైన సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల పురోగతి ని బట్టి చెల్లించాల్సిన డబ్బును లబ్ధిదారులకు అందచేయాలని కలెక్టర్ తెలిపారు. వనమహోత్సంలో భాగంగా శాఖల వాటిగా ఇచ్చిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా పెద్ద మొత్తంలో ఈత మొక్కలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. నర్సరీ నిర్వాహణలను సక్రమంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, మండల ప్రత్యేక అధికారులతో పాటు మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

## ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి



**ఆలేరు రాజముద్ర న్యూస్ :** ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలి అని కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు మొరిగాడి చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు ఎండి సలీం, ప్రసంగం రెవెన్యూ డివిజన్ సాధించాలంటే ప్రజల భాగస్వామ్యం ఉండాలి అని, ఆలేరు అభివృద్ధి రెవెన్యూ డివిజన్ ఏర్పడితే ఏ విధంగా ఈ ప్రాంత అభివృద్ధి ఉంటుందో సమావేశంలో పాల్గొన్న నాయకులు వివరించారు. పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు రెవెన్యూ డివిజన్ సాధన కొరకు కలిసి రావాలని కోరారు. సిపిఐ ఎంఎల్ నాయకులు ఆర్ జనార్ధన్, కళ్లెపు అదవయ్య, సిపిఐ నాయకులు చెక్క వెంకటేష్, సిపిఎం నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

### చందానగర్ లోని మోషన్ ఒలింపియాడ్ పాఠశాలలో బోనాల ఉత్సవాలు





**లింగంపల్లి, రాజముద్ర న్యూస్:** చందానగర్‌లోని మోషన్ ఒలింపియాడ్ స్కూల్ ప్రాంగణంలో శనివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో మరియు సాంస్కృతిక వైభవంతో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవంలో విద్యార్థులు పోతురాజు, మహాకాళి వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ దుస్తుల్లో పరిమళించిన విద్యార్థుల నృత్యాలు, పాటలు, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమానికి స్కూల్ ఛైర్మన్ ఉదయ్ రెడ్డి ముఖ్య అతిథి గా విచ్చేశారు, తెలంగాణ లో బోనాల పండుగ యొక్క విశిష్టత గురించి ప్రసంగించారు, పిల్లలను అభినందించారు. స్కూల్ ప్రిన్సిపాల్ సునీత బోనాల పండుగ గురించి వివరంగా వివరిస్తూ, ఇది మన పూర్వీకుల ఆచారాలను తెలియజేసే గొప్ప వేడుక అని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను బహుమతులతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరై పిల్లల ప్రతిభను మెచ్చుకున్నారు. బోనాల వేడుకలు స్కూల్ వాతావరణాన్ని ఓ ఆధ్యాత్మిక మహోత్సవంగా మార్చాయి.

## కలుషిత నీటిని పరిష్కరిస్తా

### : కార్పొరేటర్ పండాల



**కూకట్ పల్లి, రాజముద్ర న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గం** మూసాపేట సర్కిల్ ఫతే నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా గాంధీ పురంలో తాగునీటిలో కలుషితం అవుతుందని స్థానికులు చేసిన పిర్యాదు మేరకు డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ శనివారం ఇందిరాగాంధీ నగర్ బస్తీలో పర్యటించి స్థానికులను కలుషిత నేటి పరిశీలించారు. ఈ నేపథ్యంలో జలమండలి మేనేజర్ అనిల్ కుమార్ తో కలిసి సమస్యాత్మక ప్రాంతాలను పర్యటించారు. ఈమేరకు ఇందిరా గాంధీపురంలో ఒక వీధి మాత్రం కలుషిత నీరు సరఫరా అవుతుందని దాని ఓకి గల కారణాలు పరిశీలించి సమస్యను వారంలో పరిష్కరించాలని మేనేజర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా కషియనీటి వల్ల సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. రానున్న వర్షాకాలంలో ముందు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్నారుల ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు. బస్తీలు, కాలనీలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తిన తమ దృష్టికి తీసుకు రావాలని సతీష్ గౌడ్ సూచించారు. కార్యక్రమంలో స్థానికులు సయ్యద్ గౌస్, అన్వర్, సలీం భాయ్, షోకత్ కేసర్, హస్మత్, ఆరిఫ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను పెంచాలి

- రక్తపోటు, మదుమేహం ఉన్న వారికి క్రమం తప్పకుండా ఔషధాలు ఇవ్వాలి
- ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే నిర్వహించాలి
- జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య



**భీమదేవరపల్లి, రాజముద్ర న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను పెంచాలని, అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రి పట్ల అవగాహన పెంచాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య పేర్కొన్నారు. శనివారం నాడు భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో రేబిస్, టీటీ వ్యాక్సిన్ లను తప్పకుండ భద్రపరచాలని, ప్రజలకు అందుతున్న ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు. రక్తపోటు, మధుమేహం ఉన్న వారికి క్రమం తప్పకుండా ఔషధాలను ఇవ్వాలని సూచించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. ముల్కనూర్, వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి సుమారు 150 మందికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు సుధాకర్ హాస్పిటల్ వారు ఉచితంగా చేసినందుకు గాను డాక్టర్ సుధాకర్ ని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి, డాక్టర్ నివేదిత, హెల్త్ సూపర్వైజర్లు హెల్త్ అసిస్టెంట్లు, సిస్టర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు ఉన్నందున జిల్లాలో జరిగే ప్రజా వాణి రద్దు చేయబడినదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటన లో తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని 21వ తేదీన సోమవారం బోనాల పండుగ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం రోజు రద్దు చేయడం జరిగిందన్నారు. ఇట్టి విషయాన్ని వికారాబాద్ జిల్లా ప్రజలు గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి ప్రజలు ఎవ్వరు రాకూడదని విజ్ఞప్తి చేశారు.



## ఆలయం ముందు భక్తుల ధర్నా

**కూకట్ పల్లి, రాజముద్ర న్యూస్:** వరుసగా రెండవ రోజు వరసిద్ధి వినాయక దేవాలయం ముందు ఆలయ భక్తులు ధర్నా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డక తర్వాత గుడులు, బడులు, 30 గజాల భూములను హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి పెట్టి దేవాలయాలను అరిష్టం చేస్తున్నారని హిందూ బంధువులు స్థానికవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కె.పి.హెచ్.బి కాలనీలో 40 సంవత్సరాలుగా ఉంటున్నటువంటి వరసిద్ధి వినాయక దేవాలయానికి సంబంధించిన భూమిని హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి పెట్టాలని ఉద్దేశంతో దాని చుట్టూ ప్రహరీ నిర్మించి కోట్ల రూపాయలు దండుకోవాలని చూస్తున్నారు తప్పితే వినాయక భక్తులకు ఆలయానికి ఉన్న భూములు అమ్మొద్దని ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కె.పి.హెచ్.బి కాలనీలో కనపడిన భూములన్ని అమ్ముతున్నారని కానీ ప్రతి వినాయక చవితి దేవీ నవరాత్రి ఉత్సవాలలో, అయ్యప్ప మలదరణ సమయాలలో దాదాపు 5000 మంది భక్తులకు అన్నదానం చేసేటువంటి స్థలాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి చేపట్టొద్దని, సీఎం రేవంత్ రెడ్డి కూడా దీనిపై స్పందించి ఆలయానికి సంబంధించిన భూములను చూడాలని కాలనీవాసులు, లక్ష్మీ గణపతి భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఘనంగా ఆలేరు గ్రౌండ్ ట్రైనర్ దామోదర్ రాజు జన్మదిన వేడుకలు

**ఆలేరు రాజముద్ర న్యూస్:** మాజీ సైనికుడు, ఆలేరు గ్రౌండ్ ట్రైనర్ దామోదర్ రాజు సార్ జన్మదినం సందర్భంగా ఆలేరు రాజు సార్ టీమ్ గ్రూప్ ఆధ్వర్యంలో శనివారం రోజు ఘనంగా శాలువాతో సన్మానించి, ఫోటో అందజేశారు. అనంతరం ఆలేరు పట్టణంలోని రంగనాయక స్వామి ఆలయంలో శేషగిరి, రాజు పంతులు ఆధ్వర్యంలో వేద ఆశీర్వాదం అందజేసి స్వామి వారి చిత్ర పటాన్ని వారికీ అందజేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు ఎక్స్ ఆర్మీ రాజు సార్, టీమ్ సభ్యులు పుట్ట మల్లేష్ గౌడ్, సారాబు సంతోష్ గుప్తా, పంతం కృష్ణ, జింకల రామకృష్ణ యాదవ్, మంగ నర్సింహులు, గ్యాదపాక నాగరాజు, చోల్లేటి కనకభూషణం, మురారిశెట్టి వెంకటేష్, కటకం రాజు, పాసికంటి రమేష్, చల్లా రవీందర్ రెడ్డి, కటకం రాజేష్, బింగి సురేష్, దాసగాని మహేష్, చిరంజీవి, నమిలే ప్రవీణ్, యాట సతీష్, మన్నే సంతోష్ పాల్గొన్నారు.



## శంకర్‌పల్లిలో ఎక్స్ ప్రెస్ రైళ్లను ఆపాలి

### కేంద్ర రైల్వే మంత్రికి బిజెపి నాయకుల వినతి

**శంకర్‌పల్లి, రాజముద్ర న్యూస్ :** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి రైల్వే స్టేషన్ లో ఎక్ప్రెస్ రైళ్లను ఆపాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవను శంకర్ పల్లి మండల మున్సిపల్ బిజెపి నాయకులు కోరారు. శనివారం రోజు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ శంకర్ పల్లిలో పర్యటించారు. మున్సిపల్, మండల బిజెపి నాయకులు శంకర్ పల్లి రైల్వే స్టేషన్ లో ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలని, ఎంఎంటీఎస్ రైలు లింగంపల్లి నుండి శంకర్ పల్లి వరకు పొడిగించాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించినట్టు స్థానిక నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, నిర్మల్, ఆర్మూర్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, రాకేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, మాజి ఎమ్మెల్యే కెఎస్ రత్నం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, బిజెపి మండల, మున్సిపల్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నారపరాజు రామచందర్‌రావు నీ మర్యాదపూర్వకంగా కలిసిన హాఫీజ్ పేట్ డివిజన్ బిజెపి నాయకులు

**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, నారపరాజు రామచందర్ రావు ని తర్నాకలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులు, ఎన్.రామచందర్ రావు అన్న నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ మరింతగా బలోపేతమై, రానున్న ప్రతీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులు ఘన విజయం సాధించి, బీజేపీ అధికారంలోకి వచ్చే విధంగా కృషీ చేస్తారని అని అన్నారు, ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి, మాజీ కౌన్సిలర్ రమణయ్య, బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు, డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో, బీజేపీ నాయకులు బాలరాజు, రాజు పాల్గొన్నారు.

## దౌత్య విభేదాల తర్వాత.. తొలిసారి మాల్దీవులకు ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే వారంలో విదేశీ పర్యటనకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. జులై 23 నుంచి 26 వరకు యూకే, మాల్దీవుల్లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. గతేడాది మోదీపై, లక్షద్వీప్‌పై మాల్దీవుల మంత్రులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. విభేదాల అనంతరం ప్రధాని ఆ దేశానికి వెళ్లడం ఇదే మొదటిసారి కావడంతో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. మాల్దీవులతో బలమైన దౌత్య సంబంధాలు, పరస్పర ప్రయోజనాలు పునరుద్ధరించడానికి ఈ పర్యటన సహకరిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తంచేశారు. జులై 23-24 తేదీలలో మొదట యూకేలో జరగనున్న భారత్-బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై జరిగే చర్చల్లో మోదీ పాల్గొని..ఒప్పందంపై సంతకం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. యూకే ప్రభుత్వంతో దౌత్య, వాణిజ్య చర్చలు జరపనున్నారు. అనంతరం జులై 25-26 తేదీలలో ప్రధాని మాల్దీవులకు వెళ్లనున్నారు. మాల్దీవుల 60వ జాతీయ దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరవుతారు. గతేడాది జనవరిలో లక్షద్వీప్‌ను సందర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ.. సాహసాలు చేయాలనుకున్నవారు ఇక్కడికి రావాలని పిలుపునిచ్చారు. దీనిపై మాల్దీవుల మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఇది ఇరుదేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలను దెబ్బతీసే స్థాయికి చేరింది. అనేకమంది భారతీయులు.. ఆ దేశ టూర్ ప్లాన్‌ను విరమించుకున్నారు. సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. బాయ్‌కాట్ మాల్దీవ్స్ పేరిట హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అయింది. ఆ వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టిన మాల్దీవులు.. ఆ వ్యాఖ్యలతో తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. అనంతరం ఆ మంత్రులపైనా వేటు వేసింది. ఆ తర్వాత నుంచి అధ్యక్షుడు ముయిజ్జు తీసుకున్న భారత వ్యతిరేక నిర్ణయాలు కూడా ఇరుదేశాల మధ్య దూరాన్ని పెంచాయి.

## ఇండిగో విమానం ల్యాండింగ్‌లో సమస్య

### ప్రయాణికులు హడల్




**ముంబయి :** ముంబయి నుంచి నాగ్‌పుర్ వెళ్లిన ఇండిగో విమానం ల్యాండింగ్ సమయంలో కొంత గందరగోళం నెలకొంది. ఈక్రమంలో విమానంలోని ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. అసలేం జరిగిందంటే.. శనివారం ఉదయం ఇండిగో విమానం ముంబయి నుంచి నాగ్‌పుర్‌కు వెళ్లింది. అక్కడ విమానాశ్రయంలో ల్యాండింగ్ సమయంలో దారి సరిగా కన్పించకపోవడంతో పైలట్ విమానాన్ని మరోసారి గాల్లోకి తీసుకెళ్లారు. ఈక్రమంలో దాదాపు 15 నిమిషాలు విమానం గాల్లోనే చక్కర్లు కొట్టింది. ఈ క్రమంలో అందులోని ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఆ తర్వాత పైలట్ మరోసారి ల్యాండింగ్‌కు ప్రయత్నించగా.. సురక్షితంగా దిగింది. విజిబిలిటీ తక్కువగా ఉన్నందునే ఇలా జరిగిందని ఎయిర్‌పోర్టు అధికారులు పేర్కొన్నారు. దీనివల్ల పలు విమానాల రాకపోకలు కూడా ప్రభావితమయ్యాయన్నారు. పుణె, నాగ్‌పుర్‌తో సహా మహారాష్ట్రలోని అనేక జిల్లాల్లో గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.



## విమాన ప్రమాదంపై అది ప్రాథమిక నివేదికే..

**అహ్మదాబాద్ :** అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న విమాన ప్రమాద ఘటనపై దర్యాప్తు పూర్తికాకముందే వస్తోన్న కథనాలపై భారత్ వైపు నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంది. తాజాగా అమెరికా నుంచి అలాంటి స్పందనే వచ్చింది. మీడియా సంస్థలు ప్రచురిస్తున్న వార్తలు ఊహాగానాలతో కూడి ఉన్నాయని నేషనల్ ట్రాన్స్‌పోర్ట్ సేఫ్టీ బోర్డ్ ఛైర్మన్ జెన్నిఫర్ హమెండీ విమర్శించారు. 'ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో' తన ప్రాథమిక నివేదికను మాత్రమే విడుదల చేసిందని, దర్యాప్తునకు మరికొంత సమయం పడుతుందని వ్యాఖ్యానించారు. ఎయిరిండియా విమానం-171 కెప్టెనే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారని వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక అమెరికా అధికారులను ఉటంకిస్తూ ఇటీవల కథనం ప్రచురించింది. విమానం గాల్లో ఉండగా ఇంజిన్లు షట్‌డౌన్ కావడం, ఆ తర్వాత చేసిన రికవరీ ప్రయత్నాలు విఫలం కావడం వల్లే ప్రమాదం జరిగిందని విమాన ప్రమాదంపై ఇటీవల ప్రాథమిక నివేదిక విడుదలైన సంగతి తెలిసిందే. దర్యాప్తు పూర్తికాకముందే అమెరికా మీడియా దీనిపై కథనాన్ని ప్రచురించింది. దీనిని 'ది ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్' ఖండించింది. ప్రాథమిక నివేదిక సహజంగానే ఎటువంటి సమాధానాలు అందించదని.. దర్యాప్తు పూర్తయ్యేవరకు సంయమనం పాటించాలని కోరింది. 'ఏఏఐబీ' కూడా నిన్న ప్రకటన విడుదల చేసింది. "కొన్ని అంతర్జాతీయ మీడియా సంస్థలు నిరాధారమైన, ధ్రువీకరించని నివేదికల ద్వారా విమాన ప్రమాదంపై ఒక నిర్ణయానికి వచ్చేందుకు యత్నిస్తున్నట్లు తెలిసింది. దర్యాప్తు కొనసాగుతున్న దశలో.. ఇటువంటి చర్యలు బాధ్యతారహితమైనవి" అని ఏఏఐబీ డైరెక్టర్ జనరల్ జీవీజీ యుగంధర్ ఒక ప్రకటనలో తెలిపారు. నిరాధార సమాచారంతో భారత విమానయాన రంగం భద్రత పట్ల ప్రజల్లో ఆందోళనను సృష్టించేందుకు ఇది సమయం కాదని 'ఏఏఐబీ' పేర్కొంది. అసలు ఏం జరిగిందనే దాని గురించి సమాచారాన్ని అందించడమే ప్రాథమిక నివేదిక ఉద్దేశమని.. ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది. దర్యాప్తు విశ్వసనీయతను దెబ్బతీసే కథనాలను వ్యాప్తి చేయొద్దని సూచించింది.

**ఆ కథనాలపై ఎఫ్ఐపీ లీగల్ చర్యలు..**

వాల్‌స్ట్రీట్, రాయిటర్స్ మీడియా కథనాలపై ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పైలట్స్ న్యాయపరమైన చర్యలు మొదలుపెట్టింది. ఈ నిరాధార కథనాలు ం క్షమాపణలు చెప్పాలని, వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ నోటీసులు ఇచ్చింది.

# అమ్మవారి దయ ప్రజలందరిపై ఉండాలి

## మాజీ కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్

- పర్వతాపూర్‌లోని పోచమ్మ ఆలయ పునర్నిర్మాణమునకు రూ. 5,55,100/- నగదు రూపంలో విరాళామందించిన మాజీ కార్పొరేటర్
- ప్రజల ఆశీర్వాదం ఉన్నంత వరకు అభివృద్ధిలో ముందుంటా



**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** ప్రజల సంక్షేమం అభివృద్ధి ఆలయాల పునర్నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరితో కలిసి ముందుకు వెళ్తానని, పోచమ్మ తల్లి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని పీర్జాదిగూడ నగర మాజీ కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం పర్వతాపూర్ లోని ఆరోరా కాలేజీ వద్ద పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి తన వంతు విరాళంగా రూ. 5,55,100/- నగదు రూపంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి అమ్మవారు చాలా మహిమలు గల తల్లి అని ప్రతి ఒక్కరిని చల్లగా ఉండే విధంగా దీవిస్తారని తెలిపారు. ఆ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణంలో ఉడుతాభక్తిగా విరాళ మందించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రజల ఆశీర్వాదం, పోచమ్మ తల్లి దివ్య ఆశీస్సులు ఉన్నంతవరకు సమాజ సేవలోనే ఉంటానని ప్రజలందరికీ మంచి జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా మల్లికార్జున నగర్ కాలనీలో అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు అదేవిధంగా ఆలయ అలంకరణ, విద్యుత్ దీపాలంకరణ, పెయింటింగ్స్ కొరకు రూ.10,100/- లు, బిపిఎం గ్రీన్ ల్యాండ్స్ కాలనీలో గల మూడు మైసమ్మ అమ్మవార్ల మూడు ఆలయాలకు నూతన పట్టు వస్త్రాలతో పాటు అలంకరణ కోసం రూ.30,000/- లు, భూలక్ష్మి నగర్ కాలనీలో గల అమ్మవారి ఆలయానికి నూతన పట్టు వస్త్రాలతో పాటు అలంకరణ కోసం రూ. 10,100/- లు ఆర్థిక సహాయాన్ని అందించారు. కాలనీల ప్రజలందరూ బోనాల పండుగను అత్యంత సంబురాలతో జరుపుకోవాలని తెలిపారు. అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.





## కొత్తగా విధుల్లో చేరనున్న అధికారులు

- బాధ్యత యుతంగా నిబద్ధతతో విధులు నిర్వహించాలి
- జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** కొత్తగా విధుల్లో చేరనున్న అధికారులు బాధ్యతాయుతంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించి, వికారాబాద్ జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి అన్నారు. జిల్లా పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, శాంతిభద్రతల పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. నూతనంగా విధుల్లో చేరనున్న సబ్-ఇన్‌స్పెక్టర్ అధికారులతో శనివారం జరిగిన సమావేశంలో ఆయన వారికి పలు సూచనలు చేశారు. ఇటీవల జిల్లాకు కేటాయించబడిన 15 మంది ప్రొబేషనరీ సబ్-ఇన్‌స్పెక్టర్ (పిఎస్ఐ) అధికారుల విజయవంతమైన శిక్షణ పూర్తైన సందర్భంగా వారికి పోస్టింగ్‌లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. అంతేకాకుండా, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా నూతన ఎస్ఐలతో కలిపి మొత్తం 35 మంది సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) అధికారులకు స్థానాచలనం (ట్రాన్స్‌ఫర్లు) చేసినట్లు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ నూతనంగా విధుల్లో చేరనున్న పి ఎస్ ఐ అధికారులనుద్దేశించి మాట్లాడుతూ...మీరు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలి వారి సమస్యలను సానుకూలంగా వింటూ చట్ట పరిధిలో పరిష్కరించడానికి కృషి చేయాలని తెలిపారు.



బాధ్యతాయుతంగా, నిబద్ధతతో తమ విధులు నిర్వర్తించి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపినారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి నమ్మకాన్ని చూరగొనాలని తద్వారా పోలీసు, ప్రజా సంబంధాలను మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. అంతేకాకుండా జిల్లాలో నేరాలను నియంత్రించడంలో, శాంతియుత వాతావరణాన్ని పెంపొందించడంలో అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ ఉద్ఘాటించారు. సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు, మాదకద్రవ్యాల నివారణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిరంతరం శిక్షణ పొందుతూ, కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కూడా సూచించారు. విస్తృతమైన శిక్షణ పొందిన ఈ 15 మంది పి ఎస్ ఐ అధికారులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో తమ విధులను నిర్వర్తించడానికి సిద్ధంగా ఉన్నారని ఎస్పీ పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఈ యువ అధికారుల సేవలు ఎంతో కీలకమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వారి రాకతో జిల్లా పోలీసు విభాగం మరింత బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు. కొత్తగా పోస్టింగ్‌లు పొందిన పి ఎస్ ఐ అధికారులు, స్థానాచలనం పొందిన ఎస్ ఐ అధికారులు అందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా(డిటిసి) అదనపు ఎస్పీ పివి మురళీధర్, డిఎస్‌బి ఇన్స్పెక్టర్ డివిపి రాజ, నూతన ఎస్ఐ అధికారులు పాల్గొన్నారు.



## రైల్వే శాఖ మంత్రికి ఘన సన్మానం

**ఆలేరు రాజముద్ర న్యూస్:** శనివారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, బొగ్గు ఘనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పరిశీలనకు వెళుతూ కార్యక్రమంలో భాగంగా ఆలేరు రైల్వే స్టేషన్ లో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరు అశోక్ గౌడ్ భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ ఆలేరు మండల పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, నంద గంగేష్ శాలువాతో సన్మానం చేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాదాద్రి జిల్లాలోని పలు సమస్యల మీద మంత్రికి వినతి పత్రం అందజేయడం జరిగింది. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెంటనే పలు సమస్యలకు సానుకూలంగా స్పందించి వెంటనే పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల, పట్టణ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి

**కూకట్ పల్లి, రాజముద్ర న్యూస్:** సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ జోన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బైక్ వేగంగా వెనుక నుంచి లారీని ఢీకొట్టంతో ఘటనలో వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందాడు. ఈ మేరకు బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం కుత్బుల్లాపూర్ కు చెందిన సురేష్ (35), తన బైక్ పై వెళుతుండగా హెచ్ఏఎల్ గేట్ 2 వద్ద యూటర్న్ తీసుకుంటున్న కంటైనర్ భారీ వాహనం వెనుకనుంచి వేగంగా వచ్చి ఢీకొట్టడంతో లారీ వెనుక చక్రాల కింద పడి సురేష్ మృతి చెందాడు. కాగా విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే డయల్100కు కాల్ చేయగా. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న బాలానగర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని లారీ డ్రైవర్ సునీల్ కుమార్ ను దర్యాప్తు చేస్తున్నామని సీఐ నర్సింహా రాజు తెలిపారు.

## బరువు తగ్గించే ఔషధాల అన్వేషణలో కిమ్



**ఉత్తరకొరియా :** ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ ఏం చేసినా సంచలనమే. కానీ ఆయన పనులకు బుక్ అయ్యేది మాత్రం ఆ దేశ ప్రజలే. ప్రస్తుతం బరువును తగ్గించే ఔషధాల అన్వేషణలో ఈ నియంత పడిపోయారట. అయితే వాటిని తనలాంటి శరీరతత్వం ఉన్న పౌరులపై ప్రయోగించిన తర్వాతే తీసుకోవాలని భావిస్తున్నారని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. కిమ్ జోంగ్ ఉన్ మద్యానికి, సిగరెట్లకు బానిసైనట్లు గతంలో అమెరికాకు చెందిన ఓ పత్రిక పేర్కొంది. దాంతో ఆయన నిద్రలేమి సమస్యలతో బాధపడుతున్నట్లు వెల్లడించింది. ఫలితంగా ఆయన 140 కేజీల వరకు బరువుపెరిగి ఉండొచ్చని రాసుకొచ్చింది. ఈ క్రమంలోనే అంతర్జాతీయ మీడియా కిమ్ బరువు తగ్గాలనుకోవడం గురించి రాసుకొచ్చింది. అందుకోసం ఆయన ఎలాంటి ప్రయత్నానికైనా, ఎంత ఖర్చుకైనా వెనకాడటం లేదని సంబంధిత వర్గాలు వెల్లడించినట్లు తెలిపింది. తనను సన్నగా మార్చే, ఊబకాయం తగ్గడానికి ఉపయోగించే ఔషధాలు విదేశాల్లో ఎక్కడ ఉన్నాయో వెతకాలంటూ తన సన్నిహితులను ఆదేశించినట్లు ఆ కథనం పేర్కొంది. అలా గుర్తించిన వాటిని ఆయన నేరుగా వాడరట. ఆయన మాదిరే శరీరాకృతి, మెడికల్ హిస్టరీ ఉన్నవారిపై తొలుత ప్రయోగించనున్నట్లు సమాచారం. గతంలో కిమ్ తండ్రి కూడా నొప్పి నివారించే మందులను తన సహాయకులకు ఇంజెక్ట్ చేశారట. ఐదు అడుగుల ఆరు అంగుళాలు ఉండే కిమ్.. 2021లో ఒక్కసారిగా బరువు తగ్గిన దశ్యాలు వెలుగులోకి వచ్చాయి. వాటివల్ల అప్పట్లో ఆయన ఆరోగ్యంపై చర్చలు జరిగాయి. అయితే మళ్లీ ఆయన బరువు పెరిగినట్లు పలు చిత్రాల్లో వెల్లడవుతోంది. ఆయనకు మధుమేహం, హైబీపీ ఉన్నట్లు, కీళ్ల సంబంధిత సమస్యలు ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయి. అలాగే ఆయన బహిరంగ కార్యక్రమాల్లో ఎప్పుడూ కూర్చొనే కనిపిస్తారని, ఎక్కువ దూరం నడవరని ఉత్తర కొరియా పరిశీలకులు వెల్లడిస్తున్నారు. ఇక కిమ్ తండ్రి, తాత గుండె సంబంధిత సమస్యలతో ప్రాణాలు కోల్పోయారు. అది కూడా కిమ్ బరువు తగ్గేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు ఓ కారణం కావొచ్చని తెలుస్తోంది.

## ఏకపక్ష ఆంక్షలను ఎప్పటికీ పాటించబోం

### ఈయూపై భారత్ ఆగ్రహం




**న్యూఢిల్లీ :** రష్యా ఇంధన దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు చెందిన భారత చమురు రిఫైనరీపై ఐరోపా సమాఖ్య (ఈయూ) ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. అయితే ఈయూ చర్యలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. ద్వంద్వ ప్రమాణాలు పాటించడం మంచిది కాదని.. ముఖ్యంగా ఇంధన వాణిజ్య విషయంలో అలా చేయడం తగదని వ్యాఖ్యానించింది. ఏకపక్షంగా విధించే ఆంక్షలను భారత్ ఎప్పటికీ పాటించదని పేర్కొంది. దేశంలోని పౌరుల ప్రాథమిక అవసరాలను తీర్చడానికి వారికి ఇంధన భద్రతను అందించడం కేంద్ర ప్రభుత్వం ముఖ్య బాధ్యతగా అభివర్ణించింది. ఐరోపా సమాఖ్య తగ్గించిన ధరల పరిమితి ప్రస్తుతం బ్యారెల్‌కు 60 డాలర్లుగా నిర్ణయించింది. అంటే రష్యా తన ముడిచమురును భారత్ వంటి దేశాలకు తక్కువ ధరలకే విక్రయించాల్సి వస్తుంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద చమురు ఉత్పత్తిదారుగా రష్యా ఉంది. తాజా నిర్ణయంతో భారత్ లబ్ధి పొందనుంది. మన దేశం మొత్తం చమురు దిగుమతుల్లో రష్యా వాటా దాదాపు 40 శాతంగా ఉంది. మొదటిసారిగా భారత్‌లో అతిపెద్ద రాస్‌నెఫ్ట్ రిఫైనరీ కోసం ఫ్లాగ్ రిజిస్ట్రీని నియమిస్తున్నామని ఈయూ ఫారిన్ పాలసీ చీఫ్ కాజా కల్లాస్ పేర్కొన్నారు. తాము రష్యాపై కఠిన వైఖరితో ఉన్నామని.. ఇప్పటివరకు ఆ దేశంపై విధించిన బలమైన ఆంక్షల్లో ఇదీ ఒకటని కల్లాస్ వెల్లడించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం కొనసాగిస్తున్నందుకు క్రెమ్లిన్ యుద్ధ బడ్జెట్‌ను మరింత తగ్గిస్తున్నామని.. నిధులు అందకుండా రష్యా బ్యాంకులపై పరిమితులు విధిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే షాడో ఫ్లీట్ నౌకలపై ఆంక్షలు పెట్టినట్లు వెల్లడించారు. మరోవైపు రష్యాతో వాణిజ్య బంధాన్ని తెంచుకోకుంటే సుంకాలు విధిస్తామంటూ నాటో చీఫ్ చేసిన వ్యాఖ్యల పైనా ఇప్పటికే భారత్ ఘాటుగా స్పందించిన విషయం తెలిసిందే.

## నా కెరీర్‌లో బెస్ట్ మూమెంట్ అదే : ఆండ్రీ రసెల్

వెస్టిండీస్ ఆల్‌రౌండర్ ఆండ్రీ రసెల్ త్వరలో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకనున్న సంగతి తెలిసిందే. ఈ నెల 22న సబీనా పార్క్ (కింగ్ స్టన్) వేదికగా ఆస్ట్రేలియాతో రెండో టీ20 మ్యాచ్ అనంతరం అంతర్జాతీయ కెరీర్‌కు రిటైర్మెంట్ ఇవ్వనున్నాడు. ఆసీస్‌తో అయిదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం రసెల్‌ను ఎంపిక చేసినా.. తొలి రెండింట్లో మాత్రమే ఆడాలని అతను నిర్ణయించుకున్నాడు. ఆసీస్‌తో మొదటి టీ20 కూడా సబీనా పార్క్‌లోనే జరగనుంది. విండీస్ 2012, 2016 టీ20 ప్రపంచకప్‌లు గెలవడంలో కీలకపాత్ర పోషించిన రసెల్ తన కెరీర్‌లో బెస్ట్ మూమెంట్ ఏంటో వెల్లడించాడు. 2016 పొట్టి కప్ సెమీ ఫైనల్‌లో భారత్‌పై గెలవడం తనకు మధుర జ్ఞాపకమని పేర్కొన్నాడు. '2016 ప్రపంచ కప్‌లో భారత్‌తో జరిగిన సెమీ ఫైనల్ ఆట నా కెరీర్‌లో బెస్ట్ మూమెంట్. ఇతర బ్యాటర్లు శుభారంభం అందించగా.. నేను, లెండిల్ సిమన్స్ జట్టును విజయతీరాలకు చేర్చాం. భారత్‌లో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో 190కిపైగా లక్ష్యాన్ని ఛేదించాలి. ప్రేక్షకులంతా భారత్‌కే సపోర్ట్. దీంతో కొంత ఒత్తిడికి గురయ్యా. కానీ, పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలించింది. టార్గెట్‌ను అందుకుంటామనే నమ్మకం కలిగింది. నేను ఔటైనా ఇంకా బ్యాటర్లు ఉండటంతో స్వేచ్ఛగా ఆడాను' అని రసెల్ వివరించాడు. 2016 టీ20 వరల్డ్ కప్ సెమీస్‌లో భారత్ నిర్దేశించిన 193 పరుగుల టార్గెట్‌ని విండీస్ రెండు బంతులు మిగిలుండగానే ఛేదించింది. ఓపెనర్ జాన్సన్ చార్లెస్ (52బీ 36 బంతుల్లో) రాణించగా.. మిడిల్ ఆర్డర్‌లో వచ్చిన సిమన్స్ (82లిబీ 51 బంతుల్లో), రసెల్ (43లిబీ 20 బంతుల్లో) చెలరేగారు.

## మాంచెస్టర్ టెస్టు.. శుభ్‌మన్ గిల్‌కు
# అతిపెద్ద పరీక్ష : గ్రెగ్ చాపెల్

ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా జులై 23 నుంచి మాంచెస్టర్ వేదికగా ఇంగ్లాండ్, భారత్ మధ్య నాలుగో మ్యాచ్ మొదలుకానుంది. ఈ మ్యాచ్‌కు అత్యంత కీలకం. ఇందులో ఓడినా లేదా మ్యాచ్ డ్రా అయినా ఇంగ్లాండ్ గడ్డపై సిరీస్ గెలిచే అవకాశాన్ని టీమ్‌ఇండియా చేజార్చుకుంటుంది. ప్రస్తుతం సిరీస్‌లో భారత్ 1-2తో వెనుకబడి ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆసీస్ మాజీ క్రికెటర్, భారత మాజీ కోచ్ గ్రెగ్ చాపెల్ నాలుగో మ్యాచ్ గురించి ఓ క్రీడావార్త సంస్థకు కాలమ్ రాశాడు. శుభ్‌మన్ గిల్‌కు మాంచెస్టర్ టెస్టు రూపంలో అతిపెద్ద పరీక్షను ఎదుర్కొనబోతున్నాడని చాపెల్ అన్నాడు. ఈ మ్యాచ్ శుభ్‌మన్‌కు బ్యాటర్‌గానే కాకుండా కెప్టెన్‌గానూ కఠిన సవాలు అని పేర్కొన్నాడు. 'గిల్ కెప్టెన్‌గా ఇప్పుడిప్పుడే నేర్చుకుంటు న్నాడు. అతను భావోద్వేగాలను ప్రదర్శిస్తున్నాడు. కానీ, టైమ్‌లైన్ ఉదారంగా లేదు. నిజానికి, లార్డ్స్‌లో మైదానంలో గిల్ వ్యవహరించిన తీరు చూడటానికి బాగుంది. సమయం వృథా చేయడం గురించి జాక్ క్రాలీపై స్లెడ్జింగ్ చేశారు. కానీ, మ్యాచ్‌ల్లో విజయం సాధించినప్పుడు మాత్రమే ఇలాంటివి అర్థవంతంగా ఉంటాయి. బాగా మాట్లాడేవారు గొప్ప కెప్టెన్లుగా మారతారు. గిల్ కూడా చాలా త్వరగా వారిలో ఒకరిగా మారాలి. సాధన చేస్తున్నప్పుడు, ఆట మధ్యలో, విరామ సమయంలో డ్రెస్సింగ్ రూమ్‌లో స్పష్టంగా, ప్రశాంతంగా మాట్లాడాలి. గిల్ ప్రతి మ్యాచ్‌లో పరుగులు చేయలేడు. అతను జట్టు వాతావరణాన్ని ఉల్లాసంగా ఉంచుతూ ఆటగాళ్లను ప్రోత్సహించే విధంగా వారికి నమ్మకాన్ని కలిగించే విధంగా మాట్లాడటం నేర్చుకోవాలి' అని చాపెల్ వివరించాడు. రవీంద్ర జడేజా పోరాటంతో లార్డ్స్ టెస్టులో భారత్ చివరి వరకు పోరాడి ఓడింది. అయితే, ఈ మ్యాచ్‌లో జడేజా రిస్క్ తీసుకోవాల్సిందని చాపెల్ అభిప్రాయపడ్డాడు. 'బంతులను వదిలేస్తూ సింగిల్స్ తీస్తే ఎలా.. గెలవాల్సిన మ్యాచ్‌లో ఇలా ఎవరైనా ఆడతారా? 'టెయిలెండర్లు నీకు మద్దతుగా మాత్రమే నిలవగలరు. నువ్వే ఈ మ్యాచ్ గెలిపించాలి' అని డ్రెస్సింగ్ రూమ్ నుంచి జడేజాకు సందేశం పంపాల్సింది' అని వ్యాఖ్యానించాడు.




### హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లాభంలో క్షీణత..
## ఐసీఐసీఐ లాభం 15% పైకి..

ముంబయి: ప్రైవేటు రంగానికి చెందిన యాక్సిస్ బ్యాంక్ త్రైమాసిక ఫలితాలు నిరాశ పరచిన వేళ.. మిగిలిన ప్రైవేటు బ్యాంకుల ఫలితాలపై ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ ఏప్రిల్-జూన్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నికర లాభంలో క్షీణత నమోదు కాగా.. ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం రాణించింది.

### హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఫలితాలు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఏకీకృత ప్రాతిపదికన రూ.16,258 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.16,475 కోట్లతో పోలిస్తే లాభం 1.31 శాతం క్షీణించడం గమనార్హం. స్టాండలోన్ ప్రాతిపదికన నికర లాభం రూ.16,174 కోట్ల నుంచి రూ.18,155 కోట్లకు పెరిగింది. మొత్తం ఆదాయం రూ.83,701 కోట్ల నుంచి రూ.99,200 కోట్లకు పెరగ్గా.. ఖర్చులు రూ.59,187 కోట్ల నుంచి రూ.63,467 కోట్లకు పెరిగినట్లు బ్యాంక్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. నికర వడ్డీ మార్జిన్ 3.46 శాతం నుంచి 3.35 శాతానికి తగ్గింది. ప్రొవిజన్లు రూ.2602 కోట్ల నుంచి రూ.14,442 కోట్లకు పెరిగాయి. స్థూల నిరర్థక ఆస్తులు గడిచిన త్రైమాసికంతో పోలిస్తే 1.33 శాతం నుంచి 1.4 శాతానికి పెరిగాయి.

### ఐసీఐసీఐ బ్యాంక్ లాభం

జూన్‌లో ముగిసిన త్రైమాసికంలో ఐసీఐసీఐ బ్యాంక్ ఏకీకృత నికర లాభం రూ.13,558 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.11,696 కోట్లతో పోలిస్తే 15.9 శాతం వృద్ధి నమోదైంది. స్టాండలోన్ పద్ధతిలో నికర లాభం రూ.11,059 కోట్ల నుంచి 15.5 శాతం వృద్ధితో రూ.12,768 కోట్లకు పెరిగింది. నికర వడ్డీ ఆదాయం 10.6 శాతం వృద్ధితో రూ.21,635 కోట్లకు పెరిగింది. వడ్డీ మార్జిన్లు 4.41 శాతం నుంచి 4.34 శాతానికి తగ్గుముఖం పట్టినట్లు బ్యాంక్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ప్రొవిజన్లు గతేడాది రూ.1.332 కోట్లుగా ఉండగా.. ఈ ఏడాది రూ.1815 కోట్లకు పెరిగాయి. జూన్ 30 నాటికి స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 2.15 శాతం నుంచి 1.67 శాతానికి తగ్గాయి.

## ఆంధ్రప్రదేశ్‌లో అపార అవకాశాలు
### లోకేశ్ పోస్ట్‌పై ఆనంద్ మహీంద్రా



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో అనేక అవకాశాలు ఉన్నాయని ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా అన్నారు. రాష్ట్రంలో సోలార్ ఎనర్జీ, మైక్రో ఇరిగేషన్, టూరిజం విభాగాల్లో పెట్టుబడులు పెట్టే అంశంపై తమ బృందాలు ఆంధ్రప్రదేశ్‌తో చర్చలు జరుపుతున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో శనివారం పోస్ట్ పెట్టారు. మంత్రి నారా లోకేశ్ పెట్టిన పోస్ట్‌కు బదులిస్తూ.. ఆంధ్రప్రదేశ్ ప్రయాణంలో భాగస్వామ్యం అవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. మహీంద్రా నుంచి ఫ్యూరియో ట్రక్ తెలుగు అడ్వర్టైజ్‌మెంట్‌ను తన ఎక్స్ వేదికగా ఆనంద్ మహీంద్రా శుక్రవారం పోస్ట్ చేశారు. "ఒక్క నిర్ణయం చాలు.. మీ విధి మీ చేతుల్లో ఉంది. ట్రక్‌ను సొంతం చేసుకోండి.. జీవితం మార్చుకోండి" అంటూ తెలుగులో ఆ వీడియోకు క్యాప్షన్ పెట్టారు. ఆ వీడియోను చూసిన మంత్రి నారా లోకేశ్.. ప్రకటన హృదయాన్ని హత్తుకునేలా ఉందంటూ ప్రశంసించారు. మహీంద్రా వాహనాలకు అతిపెద్ద మార్కెట్ అయిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూడా ఇది నచ్చుతుందని పేర్కొన్నారు. పెట్టుబడులకు అన్ని అవకాశాలున్న ఏపీలో మహీంద్రా తయారీ కేంద్రాన్ని నెలకొల్పే అంశాన్ని పరిశీలించాలని ఈ సందర్భంగా కోరారు. దీనికి ఆనంద్ మహీంద్రా ఈ విధంగా బదులిచ్చారు. 'మన ప్రయాణం ఇప్పుడే ప్రారంభమైంది. మున్ముందు ఏమవుతుందో చూద్దాం' అంటూ తెలుగులోనే పోస్ట్ పెట్టడం విశేషం.

### వైద్య అవసరాల కోసం
## వ్యక్తిగత రుణం తీసుకోవచ్చా..




వైద్య అత్యవసర పరిస్థితులు చెప్పిరావు. అకస్మాత్తుగా ఏర్పడ తాయి. చాలా కుటుంబాల్లో ఇటువంటి సంక్షోభాలు వారి ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపుతాయి. వైద్య అత్యవసర పరిస్థితి మొత్తం కుటుంబానికి చాలా ఒత్తిడిని కలిగిస్తుంది. ఆరోగ్య సంరక్షణ ఖర్చులు నిరంతరం పెరుగు తున్నందున వైద్య చికిత్సలకు గణనీయ మొత్తంలో డబ్బు ఖర్చవుతుంది. అయితే, అప్పటికప్పుడు పెద్ద మొత్తంలో నగదు వారికి అందుబాటులో ఉండకపోవచ్చు. ఇటువంటప్పుడు నిధులు వెంటనే కావాలనుకుంటే, వ్యక్తిగత రుణం తీసుకో వడం అనువైన మార్గం. ఇలాంటి పరిస్థితుల్లో వ్యక్తిగత రుణం తీసుకునే అవసరం, ఈ రుణం వల్ల కలిగే ప్రయోజనాలను ఇక్కడ తెలుసుకుందాం.

### రుణ అవసరం

చాలా మంది వారి వ్యక్తిగత జీవితంలో సమస్యలు, అనారోగ్య కరకమైన జీవనశైలి, అనేక ఇతర కారణాల వల్ల మధ్యస్త వయసులోనే అనారోగ్యాలకు గురవుతున్నారు. కాబట్టి, కుటుంబంలోని వైద్య అత్యవసర పరిస్థితి ఎవరిని, ఎప్పుడు ప్రభావితం చేస్తుందో చెప్పలేం. అటువంటప్పుడు అనారోగ్యానికి సరైన చికిత్స పొందడానికి ఆసుపత్రిలో చేరాల్సి ఉంటుంది. నాణ్యమైన వైద్య సంరక్షణ చికిత్స కోసం అధిక మొత్తంలో నగదు అవసరం. ఇటువంటప్పుడు వైద్య బీమా ఉంటే మంచిదే గానీ, అది కూడా అన్ని ఖర్చులను కవర్ చేయలేకపోవచ్చు. కొన్నిసార్లు బీమా మొత్తం చికిత్సకు సరిపోదు. అందువల్ల, అత్యవసర వైద్య ఖర్చులను చెల్లించడానికి మీరు ఆరోగ్య బీమా పాలసీపై మాత్రమే ఆధారపడలేరు. అటువంటి పరిస్థితులకు మీకు సులభంగా అందుబాటులో ఉండే ప్రత్యామ్నాయ ఆర్థిక వనరు అవసరం. కాబట్టి, వైద్య అత్యవసర పరిస్థితికి వ్యక్తిగత రుణం తీసుకోవడం అవసరం పడొచ్చు.

### వ్యక్తిగత రుణం

వ్యక్తిగత రుణం నేడు అత్యంత ప్రజాదరణ పొందిన ఆర్థిక సాధనాల్లో కీలకమైంది. ఈ రుణాలు అందించే వివిధ ప్రయోజనాల కారణంగా, చాలా మంది ఆర్థిక సంక్షోభ సమయాల్లో వ్యక్తిగత రుణం కోసం దరఖాస్తు చేసుకుంటారు. వినియోగదారుల అవసరాలను తీర్చడానికి..బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఇప్పుడు విద్య, వివాహం, వెకేషన్ వంటి మొదలైన నిర్దిష్ట ఖర్చుల కోసం వ్యక్తిగత రుణాలను అందిస్తున్నాయి. అదేవిధంగా, బ్యాంకులు..కస్టమర్ల అత్యవసర వైద్య ఖర్చులను తీర్చడంలో సహాయపడేందుకు వ్యక్తిగత రుణాలను అందిస్తున్నాయి. మీకు స్థిరమైన ఆదాయం, మంచి క్రెడిట్ స్కోరు ఉంటే, వ్యక్తిగత రుణం పొందడం చాలా సులభం. ఈ రుణాలపై వడ్డీ రేట్లు 10 శాతం నుంచి ఉంటాయి.

### త్వరగా మంజూరు

వైద్య అత్యవసర పరిస్థితులు చాలా సున్నితమైనవి. కుటుంబంలో ముఖ్యమైన వ్యక్తికి ఆరోగ్య పరిస్థితి బాగాలేనప్పుడు వీలైనంత త్వరగా నిధులు ఏర్పాటు చేసుకోవాలి. దీనికి అనేక ప్రముఖ బ్యాంకులు ఆన్‌లైన్/ఆఫ్‌లైన్‌లో కూడా వ్యక్తిగత రుణం కోసం దరఖాస్తు చేసుకోవడానికి వీలు కల్పిస్తున్నాయి. అంతేకాకుండా, మెరుగైన క్రెడిట్ స్కోరు కలిగి ఉంటే రుణ మంజూరు తక్కువ సమయంలోనే అయిపోతుంది. మీరు వైద్య అత్యవసర పరిస్థితిలో వ్యక్తిగత రుణం కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు మీ పరిస్థితిని ఆర్థిక సంస్థలు కూడా అర్థం చేసుకుంటాయి. వారు కనీస డాక్యుమెంటేషన్ ప్రక్రియను అనుసరిస్తారు. అర్హత కలిగిన దరఖాస్తుదారులకు 24-48 గంటల్లో రుణ మంజూరు ప్రక్రియను పూర్తి చేస్తారు. చాలా బ్యాంకులు తమ ప్రస్తుత కస్టమర్లకు ముందస్తు ఆమోదం పొందిన రుణాలను కూడా అందిస్తున్నాయి. ఇది పొందడానికి కొన్ని నిమిషాలు మాత్రమే పడుతుంది.

### హామి అక్కర్లేదు

మీరు రుణానికి ఎటువంటి హామీని అందించాల్సిన అవసరం లేదు. ఇది ఈ రుణాన్ని తీసుకునే సౌలభ్యాన్ని మరింత పెంచుతుంది. అంతేకాకుండా, సంక్షోభ సమయాల్లో, మీరు గ్యారంటీ ఏర్పాటు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా వ్యక్తిగత రుణ వడ్డీ రేట్లు కూడా స్థిరంగా ఉంటాయి. మీ ఆర్థిక పరిస్థితులకు తగ్గట్టుగా, కాలవ్యవధిని మీరు ముందే నిర్ణయించుకోవచ్చు.

### ప్రయోజనాలు

వైద్య అత్యవసర పరిస్థితి కోసం పర్సనల్ లోన్‌తో, మీరు ఎక్కడైనా చికిత్స పొందవచ్చు. లోన్ మొత్తాన్ని ఉపయోగించి బిల్లు చెల్లించవచ్చు. పేషెంట్ల కోరిక మేరకు కొన్ని ఆసుపత్రులు తమ బిల్లులను నగదు రూపంలో చెల్లించే వారికి డిస్కౌంట్లను కూడా అందిస్తున్నాయి. ఇంకా, రుణ మొత్తం తుది వినియోగం గురించి బ్యాంకుకు తెలియజేయాల్సిన అవసరం లేదు. కాబట్టి, మీరు వైద్య అత్యవసర పరిస్థితి కోసం వ్యక్తిగత రుణంతో ఆసుపత్రి ఖర్చులే కాకుండా ఆ తర్వాత కూడా రికవరీ ఖర్చులకు ఈ నగదును ఉపయోగించుకోవచ్చు.

## 9-5 జాబ్ చేస్తే.. హర్ష్ గొయెంకా పోస్టు వైరల్



ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్‌పీజీ గ్రూప్ ఛైర్మన్ హర్ష్ గొయెంకా ఎప్పటికప్పుడు ఆసక్తికర అంశాలతో నెటిజన్లను పలకరిస్తుంటారు. తాజాగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జీవితాంతం పనిచేస్తే ఎలా నష్టం జరుగుతుందనే దానిపై పోస్టు పెట్టారు. హర్ష్ గొయెంకా ఎక్స్ వేదికగా పెట్టిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతుంది. ఆ వీడియోలో ఇంటర్న్‌షిప్ కోసం వచ్చిన ఓ విద్యార్థికి ఓ వ్యక్తి ఉద్యోగం ఇస్తాడు. నాలుగు గడుల మధ్య ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిల్చోవడమే అతడికి ఇచ్చే జాబ్. దీనికి ఓకే చెప్పి ఆ విద్యార్థి ఉద్యోగంలో చేరతాడు. ఇలా అతడి వయసు పెరిగేకొద్దీ అదే పని చేస్తూ ఉంటాడు. జీతం పెరుగుతుంది తప్ప అతడి జీవితంలో ఎలాంటి మార్పూ ఉండదు. చివరికి పదవీవిరమణ చేసేవరకు కూడా అతడు అదే కొనసాగిస్తాడు. ఇక వీడియో చివరిలో.. '9-5 పని చర్య మీ జీవితం మొత్తాన్ని లాగేసుకుంటుంది. ఇంకా ఆలస్యం కాకముందే మేల్కొండి' అనే సందేశంతో ముగుస్తోంది. ఎల్లప్పుడూ ఒకే విధంగా ఉండకుండా.. మార్పును స్వాగతించాలని గొయెంకా సూచించారు. ఈ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కాగా.. పలువురు నెటిజన్లు దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేశారు. కొంతమంది గొయెంకాతో ఏకీభవించగా.. మరికొందరు వ్యతిరేకించారు. '9-5 షిప్టు ఒక ఎర. మీలో ఎంత ప్రతిభ ఉన్నా.. పదవీవిరమణ తర్వాత మీ స్థానంలోకి మీరు వచ్చేస్తారు. జీవితాన్ని ఆస్వాదించండి. వృథా చేయకండి' అని ఓ నెటిజన్ పేర్కొన్నారు. 'సర్ జీ మీ ఉద్యోగులకు ఈ వీడియో చూపించకండి. వాళ్లు దీన్ని అనుసరించాలనుకుంటే మీ సంస్థకే నష్టం' అని మరో నెటిజన్ కామెంట్ చేశారు.



## 'అవసరాలు ఓకే.. షోఆఫ్ వద్దు'..
### బఫెట్ చెప్పిన 5 సూత్రాలు

డబ్బులు సంపాదించడం కంటే.. దాన్ని ఎలా ఖర్చు చేస్తున్నామన్నది ముఖ్యం. చాలామంది యువతకు ఆర్థిక క్రమశిక్షణ ఉండడం లేదనేది పెద్దలు చెప్పే మాట. రూ.లక్షల్లో జీతం వస్తోంది కదా అని కార్లు, ఖరీదైన బైకులు కొనుగోలు చేసేస్తుంటారు కొందరు. సోషల్‌మీడియాలో ఆడంబరాలను ప్రదర్శిస్తుంటారు. వచ్చే జీతంతో సంబంధం లేకుండా క్రెడిట్ కార్డు సాయంతో ఎడాపెడా ఖర్చు చేసేస్తుంటారు. అలాంటివారు ప్రపంచ ప్రఖ్యాత మదుపరి వారెన్ బఫెట్ మాటల్ని ఓసారి గుర్తు చేసుకోవాల్సిందే. పొదుపు, మదుపు గురించి ఆయన చెప్పిన సూత్రాలు ఆచరణీయం. ఎక్కడ డబ్బు వృథా చేయకూడదో తెలిసిన వాడే డబ్బును కాపాడగలడని చెబుతారాయన. కాబట్టి డబ్బు ఖర్చు గురించి, అలాగే ఆయన చెప్పిన 5 మదుపు సూత్రాలేంటో ఓసారి చూద్దాం.

### అవసరానికే ఇల్లు

ప్రతిఒక్కరికీ సొంతిల్లు ఓ ఎమోషన్. సొంతింట్లో నివసించడంలో ఉండే సంతృప్తి వేరు. అయితే, డబ్బులున్నాయి కదా అని 2 బీహెచ్‌కే కొనుగోలు చేయాల్సినచోట 4 బీహెచ్‌కే తీసుకోవడం అర్థం లేనిదంటారు బఫెట్. 1958లో కొనుగోలు చేసిన ఇంట్లోనే ఇప్పటికీ నివసిస్తున్నారాయన. మన అవసరానికి మించి ఇంటిని కొనుగోలు చేస్తే.. దానికి మెయింటెన్స్, ట్యాక్సులు, ఈఎంఐ.. ఇలా పెద్ద మొత్తంలో ఖర్చు తడిసి మోపెడవుతుంది. ఇల్లు మనం ఉండడానికే తప్ప.. షో ఆఫ్ కోసం కాదంటారు.

### క్రెడిట్ కార్డు ఎంత మూల్యానికి?

క్రెడిట్ కార్డు రెండువైపులా పదును కలిగిన కత్తి లాంటిది. దీన్ని ఎంత తెలివిగా వాడుకుంటే అంత మేలు. లేదంటే అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి బాటలు వేస్తుందని అంటారు వారెన్ బఫెట్. సౌలభ్యం కోసం క్రెడిట్ కార్డు వాడడం వరకు ఓకే గానీ, దాని ద్వారా అధికంగా ఖర్చు చేయడాన్ని అలవాటుగా మార్చుకోవద్దంటారు. ఒకవేళ మీరు మినిమమ్ బ్యాలెన్స్ చెల్లిస్తూ వెళితే వడ్డీల భారంతో అప్పుల ఊబిలో చిక్కుకుపోతారని, బయటకు రావడం చాలా కష్టమవుతుందని అంటారు బఫెట్.

### తరిగే ఆస్తి కారు

రయ్ రయ్‌మంటూ సొంత కారులో దూసుకెళ్లాలని చాలామందికి ఉంటుంది. జీతం పెరిగిందనో, స్థోమత వచ్చిందనో వెంటనే కారు కొనుగోలు చేస్తుంటారు. చేతిలో తగిన మొత్తం లేకపోయినా ఈఎంఐ కట్టడానికీ సిద్ధమవుతుంటారు. చాలామంది చేసే తప్పు ఇదేనంటారు బఫెట్. షోరూమ్ నుంచి కారు బయటకు రాగానే దాని విలువ తరిగిపోతుందని, కేవలం ఐదేళ్లలోనే దాని విలువ సుమారు 60 శాతం మేర పడిపోతుందని చెబుతారు. మన పెట్టుబడులు ఎప్పుడూ వాటి విలువ పెంచే వాటిలో ఉండాలే తప్ప.. తగ్గించే వాటిలో కాదంటారు. మరి బఫెట్ అసలు కారే వాడరా? అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. ఆయన కారు వాడుతుంటారు. అయితే, 2014లో కొనుగోలు చేసిన క్యాడిలాక్ ఎక్స్‌టీఎస్‌ని వినియోగిస్తున్నారు. అదీ జనరల్ మోటార్ నుంచి డిస్కౌంట్ ధరకు కొనుగోలు చేయడం విశేషం.

### లాటరీ వద్దే వద్దు

లాటరీలో అంత గెలిచారు.. ఆన్‌లైన్‌లో జూదమాడి ఇంత గెలిచారని వినడానికి బాగానే ఉన్నా.. లక్ ఆధారంగా నడిచే ఇలాంటి వాటి జోలికి వెళ్లకపోవడమే మంచిదంటారు బఫెట్. జాక్‌పాట్ తగిలితే ఒక్క దెబ్బకు లక్షాధికారి అయిపోవచ్చని చాలా మంది భావిస్తుంటారు. వాస్తవానికి ఆ అదృష్టం దక్కేది కేవలం 10 లక్షల మందిలో ఒక్కరికి మాత్రమేనన్నది ఎవరూ గమనించరని చెప్తారు. కొన్నిసార్లు జూదంలో డబ్బులు వచ్చినట్లు అనిపించినా ఒకసారి ఆ చట్రంలో ఇరుక్కుంటే పోగొట్టుకోవడం తప్ప వచ్చేది ఉండదనేది ఆయన మాట.

### ఆ పెట్టుబడుల జోలికెళ్లొద్దు

బంధువులు చెప్పారనో, స్నేహితుడు సూచించాడనో తెలియని పథకాల్లో పెట్టుబడులు పెడుతుంటారు కొందరు. ఆ పథకం గురించి సొంతంగా అధ్యయనం చేయరు. మీరు పెట్టుబడి చేస్తున్న పథకం అసలు మీకు అర్థమే కాకపోతే మీ డబ్బును రిస్క్‌లో పెడుతున్నట్లు అర్థం అంటారు బఫెట్. మరీ ముఖ్యంగా అధిక ప్రతిఫలం, ఎక్కువ లాభం వంటి పదాలు వినడానికి బాగానే ఉన్నా.. వాటిలో అంతే స్థాయిలో రిస్క్ దాగి ఉందనేది గమనించండి. కాబట్టి అలాంటి వాటి జోలికెళ్లొద్దంటారు బఫెట్.

MOVIE TIME CINEMA
సినిమా
CINEMA
www.rajamudranews.com
అక్షర రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక

# ‘మెగా 157’ లీక్స్.. స్పందించిన నిర్మాణ సంస్థ

చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. (మెగా 157), (చిరు అనిల్) వర్కింగ్ టైటిల్స్‌తో ఇది ప్రచారంలో ఉంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కేరళ పరిసర ప్రాంతాల్లో జరుగుతోంది. అయితే, ఇందులోని ఓ సన్నివేశం షూటింగ్‌కు సంబంధించిన చిత్రాలను కొందరు రికార్డు చేసి సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆ దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారాయి. తాజాగా దీనిపై నిర్మాణసంస్థ స్పందించింది. అనధికారికంగా షూటింగ్ రికార్డు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. “ఈ సినిమాకు సంబంధించిన కొన్ని అనధికార వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. అవి మా దృష్టికి వచ్చాయి. మా అనుమతి లేకుండా సెట్స్ నుంచి కంటెంట్ రికార్డు చేయొద్దని కోరుతున్నాం. అలాచేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పనుల వల్ల మా షూటింగ్‌కు అంతరాయం కలగడమే కాకుండా దీనికోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్న టీమ్ అందరినీ బాధ పెట్టినట్లే అవుతుంది. దీనికి సంబంధించిన ఫొటోలను ఎవరూ షేర్ చేయొద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. ఎంతో ప్రేమతో ఈ సినిమాను రూపొందిస్తున్నాం. అధికారిక సమాచారాన్ని మాత్రమే షేర్ చేయాలని అభిమానులను కోరుతున్నాం” అని నిర్మాణ సంస్థ ఓ నోట్‌ను విడుదల చేసింది. కామెడీ నేపథ్యంలో రూపొందుతోన్న ఈ సినిమాలో చిరంజీవి సరసన నయనతార నటిస్తున్నారు. అగ్ర కథానాయకుడు వెంకటేశ్ అతిథి పాత్రలో కనిపించనున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. చిరు.. ఇందులో తన అసలు పేరుతో (శంకర్ వరప్రసాద్ పాత్రలో) నటించనున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు ‘మన శివ శంకర్ వరప్రసాద్ గారు’ అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.






## నవ్వులు పూయిస్తున్న మోహన్‌లాల్ ‘హృదయపూర్వం’ టీజర్ చూశారా?

పాత్ర ఏదైనా తనదైన నటనతో ప్రేక్షకులను మెప్పించే అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్. ఆయన కీలక పాత్రలో రూపొందుతున్న తాజా చిత్రం ‘హృదయపూర్వం’. సత్యన్ అంతికాడ్ దర్శకుడు. మాళవిక మోహనన్, సంగీత్ ప్రతాప్, సంగీత, సిద్ధిఖీ తదితరులు నటిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీకి సంబంధించిన టీజర్ విడుదలైంది. మలయాళ సినిమా గురించి ఓ యువకుడితో మోహన్‌లాల్ సంభాషించే సన్నివేశం నవ్వులు పూయిస్తోంది. ఫ్యామిలీ డ్రామాగా దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ఆగస్టు 28న ‘హృదయపూర్వం’ ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ‘గుంటూరు కారం’పై ట్రోల్స్..

## ఇప్పటికీ అర్థం కావట్లేదు: నిర్మాత నాగవంశీ




తన సినిమాల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటుంటారు నిర్మాత నాగవంశీ. ఆయన నిర్మించిన ‘కింగ్డమ్’ జులై 31న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని ప్రమోషన్‌లో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో నాగవంశీ పాల్గొన్నారు. అందులో మహేశ్ హీరోగా వచ్చిన ‘గుంటూరు కారం’ గురించి ప్రస్తావించారు. ఆ సినిమాపై ట్రోల్స్ ఎందుకు వచ్చాయో ఇప్పటికీ అర్థం కావట్లేదన్నారు. “మనకంతా తెలుసు అనుకుంటే అప్పటితో కెరీర్ ముగిసినట్లే. ఇండస్ట్రీలోని వారికి ప్రతి శుక్రవారం ఓ సర్‌ప్రైజ్ ఉంటుంది. అది మన సినిమా అయినా.. వేరే వాళ్ల సినిమా అయినా ఏదో ఒకటి నేర్పుతుంది. ఈ మధ్య కాలంలో ‘లక్కీ భాస్కర్’ నేను అనుకున్నంత రెవెన్యూ చేయలేకపోయింది. అది నాకు ఒకరకంగా సర్‌ప్రైజే. అలాగే ‘గుంటూరు కారం’ని ఫస్ట్‌డే, సెకండ్‌డే బాగా ట్రోల్ చేశారు. అంత ట్రోలింగ్ ఎందుకు చేశారో నాకు అర్థం కావట్లేదు. ఆ సినిమాను మేం ఎక్కువగా ప్రేమించామేమో తెలియదు. తర్వాత నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలయ్యాక ఎక్కడా కూడా ఆ చిత్రం బాలేదు అని టాక్ రాలేదు. అందులో ట్రోల్ చేయాల్సినంత స్టఫ్ ఏముందో నాకు అర్థం కాలేదు. గత రెండు సంవత్సరాల్లో ఈ రెండు సినిమాలే నాకు సర్‌ప్రైజ్‌లు ఇచ్చాయి” అని చెప్పారు. “కుబేర’ తమిళ సినిమాలాగా ఉందన్నారు. విభిన్నమైన జానర్‌లో వచ్చింది. ఆ సినిమా తమిళంలో కంటే తెలుగులోనే ఎక్కువ ఆదరణను సొంతం చేసుకుంది. అందుకే ఇండస్ట్రీలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు” అని నాగవంశీ తెలిపారు.

## నా కలలు తనవిగా భావిస్తాడు..

### విజయ్ దేవరకొండపై తమ్ముడు పోస్ట్

విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న సినిమా ‘కింగ్డమ్’. ఇటీవల ఈ చిత్రం నుంచి ‘అన్నా అంటేనే..’ పాట విడుదలైన విషయం తెలిసిందే. అన్నదమ్ముల అనుబంధాన్ని చూపేలా ఉన్న ఆ పాట విని తాను భావోద్వేగానికి గురైనట్లు విజయ్‌దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ పోస్ట్ పెట్టారు. వారిద్దరి చిన్నప్పటి ఫొటోలతో చేసిన వీడియోను పంచుకున్నారు. “ఈ పాట విని ఎమోషనల్ అయ్యాను. నాకెప్పుడు కష్టం వచ్చినా విజయ్ నాకోసం ముందుంటాడు. నా కలలను తనవిగా భావిస్తాడు. మన తోబుట్టువులు బయటకు కనిపించకుండానే మనపై ఎంత ప్రేమ చూపిస్తారో నాకు మా అన్నను చూసే అర్థమైంది. మన నుంచి ఏమీ ఆశించకుండానే ఎంతో ప్రేమ చూపిస్తారు. బహుశా ఈ పాట మా ఇద్దరి కోసమే రాసి ఉంటారు. అన్న అంటే నీలా ఉండాలి” అంటూ విజయ్ దేవరకొండను ట్యాగ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. తాజాగా ‘కింగ్డమ్’ నిర్మాత నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ విజయ్ దేవరకొండపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. “విజయ్ ‘అర్జున్ రెడ్డి’లో ఒకలా కనిపించారు. ‘గీత గోవిందం’లో మరోలా కనిపించారు. ఈ రెండు సినిమాల తర్వాత అతడు తన నటనకు తగిన సినిమాలు చేయలేదని అలాంటి కథలు రాలేదని ప్రేక్షకుల్లో కంప్లైంట్ ఉంది. ‘కింగ్డమ్’తో అది పోతుంది. విజయ్‌కు ఈ సినిమా సరిగ్గా సరిపోతుంది” అని అన్నారు.






## రామయాణలో పనిచేయడం గర్వంగా ఉంది


### హన్స్ జిమ్మర్‌తో కలసి సంగీతం అందిస్తున్న రహమాన్

నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'రామాయణ' భారీస్థాయిలో తెరకెక్కుతోంది. ఇక 'రామాయణ' రెండు భాగాలుగా విడుదల కానుంది. మొదటి భాగం2026 దీపావళికి, రెండవ భాగం 2027లో విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్ర ప్రధాన తారాగణం ఖరారైంది. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. రూ.4000 కోట్లతో ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమాకు హాలీవుడ్ మ్యూజిక్ దర్శకుడు హన్స్ జిమ్మర్‌తో కలిసి ఏఆర్ రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మ్యూజిక్‌పై ఏఆర్ రెహమాన్ ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద ప్రాజెక్ట్‌కు ఇలాంటి గొప్ప సంగీత దర్శకుడితో కలిసి పనిచేస్తానని నేనే కాదు.. ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. రామాయణ’ మన భారతీయ సంస్కృతి. ఇలాంటి ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం నాకు గర్వంగా ఉంది. అంతా అనుకున్నట్లుగా జరిగి మీ ముందుకు దీన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను. నేను, హన్స్ జిమ్మర్ దీనికోసం ఎన్నో సెషన్‌లు వర్క్ చేశాం. మొదటిది లండన్‌లో, రెండోది లాస్ ఏంజెలెస్‌లో, మూడో సెషన్ దుబాయ్‌లో చేశాం. హన్స్ అన్ని విషయాల్లో నాలానే ఆలోచిస్తారు. మన సంస్కృతిపై ఎంతో గౌరవం ఉంది. తనకు ఏమైనా అర్థం కాకపోతే 'దీన్ని వెస్ట్రన్ స్టైల్‌లో కంపోజ్ చేయచ్చా' అని అడుగుతారు. రామాయణ సినిమా అందరూ ఁగా రానుంది. కచ్చితంగా చరిత్ర సృష్టిస్తుందని రహమాన్ అన్నారు. హన్స్ జిమ్మర్ ఎన్నో హాలీవుడ్ సినిమాలకు సంగీతం అందించారు. 'డ్యూన్', 'ఇంటర్ స్టెల్లార్' వంటి చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టర్‌గా తన ప్రతిభతో ఆకట్టుకున్నారు. రెండుసార్లు ఆస్కార్ అవార్డులను, ఐదుసార్లు గ్రామీ అవార్డులను సొంతం చేసుకున్నారు.

# ఓ పోరాట వీరుడి నేపథ్యంతో కథ అల్లాం

## హరిహర వీరమల్లుపై నిర్మత ఎఎం రత్నం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, పాటలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ ఉత్సాహంతో ప్రచార కార్యక్రమాల్లో చిత్ర బృందం జోరు పెంచింది.జూలై 21న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించబోతున్నారు. అలాగే తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన లెజండరీ నిర్మాత ఎ.ఎం. రత్నం.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 17వ శతాబ్దం నేపథ్యంలో జరిగే కథ ఇది. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా ఇది నిజ జీవిత కథ కాదు. ఓ కల్పిత పాత్రను తీసుకొని, దాని చుట్టూ కథ అల్లుకోవడం జరిగింది. హరి హర వీరమల్లు పేరు పెట్టడానికి కారణం ఏంటంటే.. హరి హర అంటే విష్ణువు, శివుడు కలయిక. అలాగే వీరుడిని సూచించేలా వీరమల్లు అని పెట్టాము. నేను 'భారతీయుడు' సహా ఎన్నో భారీ చిత్రాలను నిర్మించాను. అయితే నా సినీ జీవితంలో ఇంత సుదీర్ఘ ప్రయాణం చేసిన సినిమా ఇదే. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అయితే ఇది పవన్ కళ్యాణ్ గారు డేట్స్ ఇచ్చినంత మాత్రాన వెంటనే పూర్తి చేయగలిగే సాధారణ చిత్రం కాదు. అత్యంత భారీ చిత్రం. సెట్స్, గ్రాఫిక్స్‌తో ముడిపడిన చారిత్రక కథ. అందుకే ఆలస్యమైంది. నేను నిర్మించిన సినిమాల్లో 90 శాతానికి పైగా విజయం సాధించాయి. ఆ అనుభవంతో చెప్తున్నాను.. హరి హర వీరమల్లు ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. నేను రూపొందించిన ఎక్కువ శాతం సినిమాలు అలాగే ఉంటాయి. జూలై 24 తెల్లవారుజాము నుంచి షోలు వేయాలని మేము భావించాము. కానీ అభిమానులు ముందురోజు రాత్రి నుంచే షోలు వేయాలని కోరుతున్నారు. వారి కోరిక మేరకు జూలై 23 రాత్రి నుంచి షోలు వేసే ఆలోచనలో ఉన్నాము. ఖుషి, బంగారం తర్వాత పవన్ కళ్యాణ్ గారితో చేసిన మూడో చిత్రమిది. పవన్ కళ్యాణ్ గారు జాతీయ నాయకుడిగా ఎదిగారు. ఆయన సినిమా వస్తుందంటే దేశవ్యాప్తంగా దృష్టి ఉంటుంది. అందుకే మేము బాధ్యతగా భావించి, మరింత శ్రద్ధగా సినిమాని రూపొందించాము. పవన్ కళ్యాణ్ గారి గౌరవానికి తగ్గట్టుగా సినిమా ఉంటుంది. అలాగే పవన్ గారి అభిమానులతో పాటు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను.. ఈ సినిమా మెప్పిస్తుందనే నమ్మకం ఉంది.మా అబ్బాయి అని చెప్పడం కాదు కానీ, జ్యోతికృష్ణ దర్శకత్వ ప్రతిభ చూసి ఆశ్చర్యపోయాను. మేమందరం చూడని ఓ కొత్త కోణంలో ఈ కథని చూశాడు. మన చరిత్రను ముడిపెడుతూ ఈ తరానికి చేరువయ్యేలా.. ఇండియన్ జోన్స్ తరహాలో సినిమాని గొప్పగా మలిచాడు. సాంకేతికంగా కూడా ఎంతో ఉన్నతంగా ఆలోచించాడు. జ్యోతికృష్ణ పనితీరు చూసి పవన్ కళ్యాణ్ గారు కూడా ప్రశంసించారు.




## షారూఖ్ ఖాన్‌కు గాయం.. అమెరికా పయనం

బాలీవుడ్ స్టార్ హీరో షారుక్‌ఖాన్ గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. ఆయన హీరోగా తెరకెక్కుతోన్న 'కింగ్' షూటింగ్‌లో ప్రమాదం జరిగినట్లు- తెలుస్తోంది. గాయానికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా బయటకు రాలేదు. అయితే, అత్యవసర చికిత్స నిమిత్తం షారుక్ అతని బృందం అమెరికా వెళ్లినట్లు- ఆంగ్ల మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఓ యాక్షన్ సన్నివేశంలో డూప్ లేకుండా స్టంట్ చేస్తుండగా ఆయనకు గాయాలైనట్లు కథనాలు పేర్కొన్నాయి. అది తీవ్రమైన గాయం కాదని, కండరాల గాయం అని వర్గాలు తెలిపాయి. దీంతో ప్రస్తుతం జరుగుతోన్న 'కింగ్' షూటింగ్‌ను సెప్టెంబర్‌కు వాయిదా వేసినట్లు- కూడా వార్తలు వైరల్ అవుతున్నాయి. షారుక్ ఖాన్ ఆయన కుమార్తె సుహానా ఖాన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'కింగ్'. యాక్షన్ కథా నేపథ్యంలో ఈ చిత్రాన్ని సిద్ధార్థ్ ఆనంద్ రూపొందిస్తున్నారు. ఇందులో సుహానాకు తల్లి పాత్రలో రాణీ ముఖర్జీ కనిపించనున్నట్లు- సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు- చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.



## విజయ్ సినిమాతో పోటీ.. రూమర్స్‌పై స్పందించిన సుధా కొంగర

‘అమరన్’తో గతేడాది విజయాన్ని అందుకున్నారు నటుడు శివ కార్తికేయన్. ఆయన హీరోగా సుధా కొంగర దర్శకత్వంలో ‘పరాశక్తి’ సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రంపై దర్శకురాలు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఈ సినిమా విజయ్ ‘జన నాయగన్’తో పోటీపడనుం దంటూ వస్తోన్న వార్తలపై స్పందించారు. “రెండు సినిమాలు సంక్రాంతికి పోటీపడ నున్నట్లు వార్తలు వస్తున్నాయి. కానీ, నిజం చెప్పాలంటే నాకు వాటి గురించి తెలియదు. పరాశక్తి ఎప్పుడు విడుదల కావాలో నిర్మాతలు మాత్రమే నిర్ణయిస్తారు. అందులో నా ప్రమేయం ఉండదు. శివకార్తికేయన్‌ను ఈ సినిమాలో కథానాయకుడిగా ఎంపిక చేయడానికి ఓ కారణముంది. ఆయన పక్కింటి అబ్బాయిలా కనిపిస్తాడు. ఈ లక్షణాలు ఉన్న వ్యక్తి కథలో హీరో పాత్రకు సరిగ్గా సరిపోతాడు. అందుకే అతడిని ఎంపిక చేశాను. రవి మోహన్ గొప్ప నటుడు ఆయన నిజజీవిత స్వభావం ఇందులో విలన్ పాత్రకు భిన్నంగా ఉన్నప్పటికీ అతడినే ఎంపిక చేశాను” అని సుధా కొంగర తెలిపారు. హెచ్.వినోద్ దర్శకత్వంలో విజయ్ నటిస్తోన్న ‘జన నాయగన్’ వచ్చే ఏడాది జనవరి 9న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ విషయాన్ని ఇప్పటికే దర్శక నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. అయితే పరాశక్తిని కూడా సంక్రాంతికే విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి.



Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com